విలేఖరులు
కావలెను
రాష్ట్ర వ్యాప్తముగా అన్ని జిల్లా లకు బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్ లు, నియోజకవర్గ స్థాయి ఇంచార్జ్ లు, మండలముల వారిగా రిపోర్టర్ లు కావలెను.
(అనుభవము కలవారికి ప్రాధాన్యత కలదు)
పూర్తి వివరములకు: 6281086394
సంప్రదించగలరు ఎడిటర్ చల్లా శ్రీకాంత్

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM
RNI : APBIL/2023/86665

గుంటూరు | సంపుటి : 01 | సంచిక : 225 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | శనివారం 14 సెప్టెంబర్ 2024 | పేజీలు : 8 | వెల :రూ 2-00

GUNTUR | VOL-01 | ISSUE - 225 | CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO | 14 SATURDAY SEPTEMBER 2024 | PAGES : 8 | Rs :2-00

## వరదలతో నష్టం.. ఆర్అండ్‌బీ శాఖపై సీఎం చంద్రబాబు సమీక్ష



అమరావతి: రాష్ట్ర సచివాలయంలో రహదా రులు భవనాలు శాఖపై ఏపీ సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో జరిగిన నష్టం అంచనాపై అధికారులతో సీఎం చర్చిం చారు. మధ్యాహ్నం విజయవాడలోని కలెక్టర్ కార్యాల యానికి ముఖ్యమంత్రి బయలుదేరి వెళ్లనున్నారు. వరద బాధితు లకు సహాయంలో భాగంగా బ్యాంకర్లు, ఇన్సూరెన్స్ ఏజెన్సీల ప్రతినిధులతో సీఎం మాట్లాడనున్నారు.

**18న ఏపీ క్యాబినెట్ సమావేశం**

ఈనెల 18న సీఎం చంద్రబాబు అధ్యక్షతన రాష్ట్ర క్యాబి నెట్ సమావేశం జరగనుంది. అమరావతిలోని సచివా లయంలో ఉదయం 11 గంటలకు క్యాబినెట్ భేటీ నిర్వహించనున్నారు. ఈనెల 15 సాయంత్రం 4 గంట ల్లోగా దీనికి సంబంధించిన ప్రతిపాదనలు పంపిం చా లని ప్రభుత్వం అన్నిశాఖలకు ఆదేశాలు జారీ చేసింది.

# హౌసింగ్‌లో అవినీతి అధికారులు తొలగింపు




- పొరుగు సేవల సిబ్బందిపై వేటు
- ఈఈ పి చంద్రశేఖర్ సరెండర్
- తూతూ మంత్రంగా చర్యలు
- పలు పత్రిక కథనాలకు స్పందించిన కలెక్టర్
- పెద్ద చేపలను వదిలేసి చిన్న చేపల పై చర్యలు

రాయల్ జర్నలిజం ,(రాయచోటి ),సెప్టెంబర్ 13:-గత ప్రభుత్వం పేదలకు ఇల్లు కాదు ఊర్లు కడుతున్నామంటూ అప్పట్లో అవసరం నిమిత్తం కీలక బాధ్యతలను పొరుగు సేవల సిబ్బందికి కట్టబెట్టి వారికి దోచిపెట్టిన వ్యవహారం అందరికీ తెలిసిందే. పేదలకు ఏమో ఇండ్లు కట్టివ్వకుండా మొండిగోడలు వెక్కిరించిన పునాదులు వేలాడుతున్న ఇనుప చూడలే కనిపిస్తున్నాయి. కేంద్రం ఇచ్చే నిధులు కూడా దారి మళ్లించి పేదల సొంతింటి కలను పీడకలుగా మార్చారు. ఇప్పుడు అవినీతి దందా ఒక్కొక్కటి బయటపడుతున్నాయి. అందుకు తార్కానమే సంచలనం కలిగిస్తున్న నారాయణరెడ్డి పల్లి జగనన్న లేఔట్ లో జరిగిన అవినీతి. వీటన్నిటికీ బాధ్యులైన రాయచోటి పట్టణ ఏఈ ని రీవర్షన్ ఇస్తూ వర్క్ ఇన్స్పెక్టర్ గా నియమించాలని... వర్క్ ఇన్స్పెక్టర్ గా పని చేస్తున్న ఉద్యోగులను తొలగించాలని సమస్త ఎండి వెంకటరమణారెడ్డి గతంలో ఉత్తర్వులు ఇచ్చారు. అప్పటినుంచి నెలల తరబడి నాన్చుతూ తాజాగా వీరిపై చర్యలకు ఉపక్రమించారు. ప్రస్తుతం గృహ నిర్మాణ సంస్థలో అక్రమణకు పాల్పడిన అధికారులు సిబ్బందిపై వేటు పడింది. ఇన్ని రోజులు దాబూచులా ఆడడానికి కారణం ఎవరు.....? గతంలో శాఖపరమైన విజిలెన్స్ దర్యాప్తులో అక్రమాలు వెలుగు చూడగా ఆ సమస్త ఉన్నతాధికారులు చర్యలకు జిల్లా అధికారులు ఆదేశించారు. ఉత్తర్వులు అమలు చేయకుండా గతంలో తొక్కి పెట్టిన వ్యవహారాన్ని తాజాగా అన్నమయ్య జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ బయటికి తీశారు. మరింత లోతుగా విచారిస్తే మరి కొంతమంది ఉద్యోగాలు కోల్పోవాల్సి వస్తుందని నామమాత్రంగా దర్యాప్తు సాగిస్తున్నారని పలువురు ఆరోపణలు ఉన్నాయి. సమస్త ఈ ఈ అండ్ డిఈ పి చంద్రశేఖర్ ను సమస్త ఎండి కార్యాలయానికి సరెండర్ చేయగా ఏఈ గా మరియు వర్క్ ఇన్స్పెక్టర్లుగా పని చేస్తున్న ఉద్యోగులను తొలగిస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటివరకు బయటపడిన అవినీతి మేరకు బాధ్యులైన రాయచోటి పట్టణ ఏఈ మరియు వర్క్ ఇన్స్పెక్టర్ను

ఉద్యోగం నుంచి తొలగించారు మరి కొంతమంది రాజకీయ పలుకుబడి మరియు సమస్త పై (పెట్రోల్ పోసుకుని బెదిరించినవారు) ఆరోపణలు చేసిన వర్క్ ఇన్స్పెక్టర్లను మాత్రం చర్యల నుంచి మినహాయించారు. తన అక్రమ సంపాదనతో వ్యవస్థలను మేనేజ్ చేశాడని ఆరోపణలు భారీగా వినిపిస్తున్నాయి. అవినీతికి పాల్పడింది గాక ఈ వ్యవహారం బయటపెట్టిన విలేకరులు మరియు సంస్థలపై ఎస్సీ ఎస్టీ కేసులు పెడతాం మరియు అంతు చూస్తాం అని బెదిరించడం ఆనవాయితీగా మారింది. వీరిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని పలువురు పత్రిక విలేకరులు కోరారు.

## మూడో రోజు కొనసాగుతున్న ప్రకాశం బ్యారేజీ వద్ద పడవల తొలగింపు ప్రక్రియ



విజయవాడ: ప్రకాశం బ్యారేజీ వద్ద పడవల తొలగింపు ప్రక్రియ వరుసగా మూడోరోజు ముమ్మరంగా కొనసాగుతోంది. గేట్ల వద్ద చిక్కుకున్న 4 భారీ పడవలను బయటకు తీసేందుకు రంగం లోకి దిగిన నిపుణుల బృందం తీవ్రంగా శ్రమిస్తోంది. కాకినాడ నుంచి వచ్చిన 14 మంది నిపుణుల బృందం నేతృత్వంలో భారీ బోట్లు బయటకు లాగేందుకు ఏర్పాట్లు చేసింది. ఒక్కోక్కటి 50 టన్నుల కు పైగా బరువులాగే 7 శక్తిమంతమైన పడవలతో రెస్క్యూ ఆపరేషన్ చేపట్టారు. చిక్కుకున్న పడవలకు గొలుసులను కట్టి బయటకు లాగనున్నారు. ఇప్పటికే విశాఖకు చెందిన డైవింగ్ టీంతో ఒక బోటును రెండుగా ముక్కలు చేశారు. రెండుగా కోసిన ఈ బోటును తొలుత బయటకు లాగేందుకు ఏర్పాట్లు చేశారు. అనంతరం మిగిలిన 3 బోట్లనూ భారీ పడవల సాయంతో బయటకు తీయనున్నారు. బ్యారేజీ గోడలు, గేట్లకు నష్టం జరగకుండా బోట్లను తీసేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. వీలైనంత త్వరలో బోట్లు బయటకు తీసేలా చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు.

# పోలీసు కస్టడీకి నందిగం సురేష్



అమరావతి: ఏపీలో గత వైసీపీ ప్రభుత్వ హయాంలో టీడీపీ కేంద్ర కార్యాలయంపై దాడి చేసిన కేసులో మాజీ ఎంపీ నందిగం సురేశ్ కు మరో ఎదురుదెబ్బ తగిలింది. ఇప్పటికే ఈ కేసులో అరెస్టు తర్వాత గుంటూరు జైల్లో ఉంటున్న సురేశ్ కు మంగళగిరి కోర్టు ఇవాళ మరో షాకిచ్చింది. పోలీసుల వినతి మేరకు ఆయన్ను మూడు రోజుల పాటు కస్టడీకి అప్పగిస్తూ ఆదేశాలు జారీ చేసింది. దీంతో ఆయన్ను కస్టడీలో విచారించేందుకు పోలీసులు సిద్ధమవుతున్నారు. వైసీపీ మాజీ ఎంపీ అయిన నందిగం సురేశ్ ను టీడీపీ కేంద్ర కార్యాలయంపై దాడి కేసులో ఈ నెల 15 నుంచి 17 వరకూ పోలీసు కస్టడీలో విచారించేందుకు మంగళగిరి కోర్టు ఆదేశాలు ఇచ్చింది. దీంతో ఆయన్ను ఉదయం నుంచి మధ్యాహ్నం వరకూ విచారించేందుకు పోలీసులు సిద్ధమవుతున్నారు. ప్రస్తుతం గుంటూరు జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్న సురేశ్ ను ఎల్లుండి పోలీసులు అదుపులోకి తీసుకోనున్నారు. ఆయన్ను మంగళగిరి రూరల్ పీఎస్ లో విచారించబోతున్నారు. ఈ నెల 5న అరెస్టు తర్వాత పోలీసులకు విచారణలో నందిగం సురేశ్ సహకరించడం లేదు. దీంతో ఆయన్ను కస్టడీలోకి తీసుకుని విచారించేందుకు పోలీసులు కోర్టు అనుమతి కోరారు. ఇప్పుడు మంగళగిరి కోర్టు అనుమతి ఇవ్వడంతో మూడు రోజుల పాటు టీడీపీ కేంద్ర కార్యాలయంపై దాడి కేసులో విచారించనున్నారు. అప్పట్లో దాడికి సురేశ్ ను పంపింది ఎవరు, ఈ మొత్తం ఆపరేషన్ నడిపించింది ఎవరు, ఎవరెవరు పాల్గొన్నారనే అంశాలపై సురేశ్ నుంచి వివరాలు తీసుకునే అవకాశముంది. ఇదే కేసులో ఇవాళ సుప్రీంకోర్టు మరో ఇద్దరు వైసీపీ నేతలు దేవినేని అవినాష్, జోగి రమేశ్ అరెస్టు కాకుండా తాత్కాలిక ఊరటనిచ్చింది.

## వరదలో 36వేల ద్విచక్రవాహనాలు పాడయ్యాయి: మంత్రి నారాయణ

విజయవాడ: మూడు డివిజన్ల పరిధిలోని 10 వీధుల్లో ఇంకా వరద నీరు ఉందని మంత్రి నారాయణ తెలిపారు. వరదల వల్ల 33 వేల ఇళ్లు, 36 వేల ద్విచక్రవాహనాలు పాడ య్యాయని చెప్పారు. వరద బాధితుల సహాయం కోసం బ్యాం కర్లు, బీమా కంపెనీల ప్రతినిధులతో సీఎం చంద్రబాబు, మంత్రులు భేటీ అయ్యారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడారు. పాడైన ఇళ్లు, వాహనాలకు సంబంధించి శనివారం ఉదయానికి డేటా సేకరణ పూర్తవతుందున్నారు. డేటా పూర్తిగా వచ్చాక దేనికెంత ఇవ్వాలనేది నిర్ణయిస్తామని చెప్పారు. వాణిజ్య దుకాణాలకు జరిగిన నష్టంపై శనివారం సాయంత్రానికి వివరాలు అందుతాయన్నారు.

## చిత్తూరు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం.. 8మంది మృతి



బంగారుపాళ్యం: చిత్తూరు జిల్లాలో శుక్రవారం మధ్యాహ్నం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. బంగారుపాళ్యం మండలం మొగలి కనుమరహదారిలో బస్సు, రెండు లారీలు ఢీ కొన్న ఘటనలో ఎనిమిది మంది ఘటనా స్థలంలోనే మృతి చెందారు. మరో 30 మంది తీవ్రంగా గాయపడ్డారు. చిత్తూరు వైపు నుంచి పలమనేరు వెళుతున్న ఆర్టీసీ బస్సును పలమనేరు వైపు నుంచి ఐరన్ లోడుతో వస్తున్న లారీ ఢీ కొట్టడంతో ఈ దుర్ఘటన చేసుకుంది. కనుమ రహదారిలో మితిమీరిన వేగంతో వస్తున్న లారీ అదుపు తప్పి పక్క రోడ్డులో ఎదురుగా వస్తున్న బస్సు పైకి దూసుకెళ్లింది. ఘటనలో ఆర్టీసీ డ్రైవర్? తో పాటు ఎనిమిది మంది మృత్యువాత పడ్డారు. మరో 30 మంది గాయపడ్డారు. క్షతగాత్రులను పలమనేరు ప్రాంతీయ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. వారిలో ఐదుగురి పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, ఎస్పీ ఘటనా స్థలికి చేరుకుని సహాయక చర్యలను పర్యవేక్షించారు.

**క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలి: సీఎం**

మొగలి కనుమదారిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఎనిమిది మంది మృతి చెందడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటనపై ఆరా తీసిన సీఎం.. సహాయక చర్యలు, బాధితులకు అందుతున్న వైద్య సాయంపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.

## తెలుగు రాష్ట్రాలకు రెండు కొత్త వందేభారత్ రైళ్లు: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



హైదరాబాద్: తెలుగు ప్రజలకు ప్రధాని మంత్రి నరేంద్ర మోదీ వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కానుక అందించారు. ఈ నెల 16న ప్రధాని మోదీ తెలుగు రాష్ట్రాల్లో 2 కొత్త వందే భారత్ రైళ్లను ప్రారంభించనున్నారు. నాగ్‌పూర్ - హైదరాబాద్, దుర్గ్ - విశాఖపట్టణం మధ్య రెండు వందే భారత్ రైళ్లు పరుగులు పెట్టనున్నాయి. దిల్లీ తర్వాత హైదరాబాద్ నుంచే అత్యధికంగా వందేభారత్ రైళ్ల అనుసంధానత కలిగిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు.

**వయో వృద్ధులకు మోదీ ఆపన్న హస్తం**

వయోవృద్ధుల సంక్షేమానికి ప్రధాని మోదీ ఆపన్న హస్తం అందించారని కేంద్రమంత్రి తెలిపారు. "70 ఏళ్ల దాటిన వారందరికీ రూ.5లక్షల వరకు ఆరోగ్య బీమా కల్పించారు. పేద, ధనిక తేడా లేకుండా 6 కోట్ల మంది వయోవృద్ధులకు లబ్ధి చేకూరనుంది. వచ్చే రెండేళ్లలో ఈ పథకంపై రూ.3,437 కోట్లను కేంద్రం ఖర్చు చేయనుంది. తెలంగాణ నుంచి అదనంగా మరో 10 లక్షల మంది సీనియర్ సిటిజన్లకు లబ్ధి జరగనుంది. 70 ఏళ్లు దాటిన వయో వృద్ధులందరికీ.. ఈ పథకం కోసం ప్రత్యేక గుర్తింపు కార్డులు ఇవ్వనున్నట్లు కేంద్రం ప్రకటించింది. ఇప్పటికే ఆయుష్మాన్ పరిధిలో ఉన్న కుటుంబాల్లోని 70 ఏళ్లు దాటిన వయోవృద్ధులకు అదనంగా ఏడాదికి రూ.5లక్షల టాప్-అప్ కవర్ ఇవ్వనుంది. కేంద్రం నిర్ణయంతో.. వయోవృద్ధుల్లో హర్షం నెలకొంది. వయోవృద్ధులపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్న ప్రధాని మోదీకి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కృతజ్ఞతలు" అని కిషన్‌రెడ్డి తెలిపారు.

## రసాయన పరిశ్రమలో గ్యాస్ లీక్.. భయానక పరిస్థితి



థానే: మహారాష్ట్రలోని రసాయన పరిశ్రమలో గ్యాస్ లీక్ అవడంతో భయానక పరిస్థితి నెలకొంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. థానే జిల్లా అంబర్‌నాథ్ ప్రాంతంలోని ఓ రసాయన పరిశ్రమలో గురువారం రాత్రి 11 గంటల సమయంలో గ్యాస్ లీక్ అయ్యింది. నగరం మొత్తం దట్టమైన పొగ కమ్ముకోవడంతో ప్రజలు భయాందోళనకు గురయ్యారు. గంటల వ్యవధిలోనే స్థానికంగా ఉన్న ప్రజలు రసాయన వాయువుల ప్రభావానికి గురయ్యారు. స్థానికుల్లో చూపు మందగిం చడం, కళ్లు, గొంతులో మంట, శ్వాస తీసుకోవడంలో ఇబ్బం దులు మొదలైన సమస్యలు వస్తున్నట్లుగా అధికారులు పేర్కొన్నారు. వెంటనే రంగంలోకి దిగిన థానే మున్సిపల్ కార్పొరేషన్ (టీఎంసీ) విపత్తు నిర్వహణ విభాగం ప్రజలను ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం వారికి ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదని, పరిస్థితులు అదుపులో ఉన్నాయని టీఎంసీ చీఫ్ యాసిన్ తాడ్వి తెలిపారు. ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావద్దని, సమస్యలు ఉన్నవారు వెంటనే తమను సంప్రదించాలని సూచించారు. ఫ్యాక్టరీలో ఫాస్పరస్ సంబంధిత రసాయనం లీక్ అవడం వల్ల దట్టమైన తెల్లటి పొగ చుట్టుపక్కల ప్రాంతాలకు వ్యాపించిందని అధికా రులు తెలిపారు. తాత్కాలికంగా కంపెనీని మూసివేశారు. ఈ ఘటనపై దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

# ఏలేరు ముంపూ మానవ తప్పిదమే

### వరదల్ని అడ్డుకోవడమే రావట్లేదన్న జగన్..



అమరావతి: ఏలేరు వరదలకు కారణమైన భారీ వర్షాలపై రాష్ట్ర ప్రభుత్వానికి సమాచారం ఉందని, అయినా ప్రజలను అప్రమత్తం చేయడంలో విఫలమైందని వైసీపీ అధినేత వైఎస్ జగన్ ఇవాళ ఆరోపించారు. ఏలేరు వరద ప్రభావిత ప్రాంతాల్లో ఇవాళ జగన్ పర్యటించారు. పిఠాపురం నియోజకవర్గం పరిధిలోకి వచ్చే వరద ప్రాంతాల్లో పర్యటించిన జగన్.. అనంతరం మీడియాతో మాట్లాడారు. ఏలేరు వరదలను అడ్డుకోవడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని జగన్ విమర్శించారు. ఏలేరు రిజర్వాయర్ కు ఇన్ ఫ్లో ఉన్నప్పటికీ వరదల నిర్వహణలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని జగన్ ఆరోపించారు. సీఎం చంద్రబాబుకు మానవత్వం ఉంటే ఓ ప్రత్యేకాధికారిని నియమించి ఏలేరు వరదల్ని అడ్డుకునే వారని తెలిపారు. ఐఎండీ నుంచి పూర్తి సమాచారం ఉన్నప్పటికీ చంద్రబాబు నిర్లక్ష్యంగా ఉండిపోవడం వల్లే ఏలేరు వరదలు వచ్చాయని విమర్శించారు. ఏలేరు రిజర్వాయర్ పూర్తి నీటి మట్టానికి చేరుకున్నప్పటికీ అధికారులు అప్రమత్తంగా వ్యవహరించలేదన్నారు. ఏలేరు రిజర్వాయర్ లో నీటి ఇన్ ఫ్లో ఎలా వచ్చిందో, దాన్ని వదలకుండా ప్రభుత్వం ఎలా వదిలేసిందో జగన్ వివరించారు. అందుకే ఈ వరదలు కూడా మానవ తప్పిదమే అన్నారు. బాధ్యతలేని ప్రభుత్వం ప్రజల ప్రాణాల్ని లెక్కలేకుండా వ్యవహరించిందన్నారు. చంద్రబాబు గోబెల్స్ ప్రచారంలో దిట్ట అని, ఆ అబద్ధాలను సైతం అమ్మగలిగిలిన సామర్థ్యం ఆయనకే ఉందన్నారు. కాలవల ఆధునీకీరణ చేయడంలోనూ చంద్రబాబు విఫలమయ్యారని జగన్ విమర్శించారు. అప్పట్లో తన తండ్రి వైఎస్సార్ కాలవల ఆధునికీకరణ చేపట్టారని, ఆ తర్వాత ఎవరూ దాన్ని పట్టించుకోలేదన్నారు.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM

# ఎడిటోరియల్

## ఈ బద్ధకం వదిలేద్దాం!

ఆరోగ్యమే మహాభాగ్యమంటాం. ఆరోగ్యంగా ఉండేందుకు కనీసపాటి శ్రమైనా చేస్తున్నామా? శారీరక శ్రమ, క్రమం తప్పని కదలికల వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని తెలిసినా, భారతీయులు బద్ధకపు జీవనశైలినే అనుసరిస్తున్నారట. క్రియాశీలక జీవనవిధానానికి సంబంధించి ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) కొన్ని మార్గదర్శకాలు పేర్కొంది. కానీ, మన దేశం నుంచి 20 కోట్ల మంది (15.5 కోట్ల మంది వయోజనులు, 4.5 కోట్ల మంది కౌమార వయస్కులు) వాటిని పాటించడంలో విఫలమవుతున్నారు. డాల్‌బెర్గ్ వారి 'స్టేట్ ఆఫ్ స్పోర్ట్స్ అండ్ ఫిజికల్ యాక్టివిటీ' (సాపా) నివేదిక తాజాగా ఈ సంగతి వెల్లడించింది. ఈ నివేదిక ఆందోళన కలిగించడమే కాక, ఆటలు, వ్యాయామం విషయంలో భారతీయులు శ్రద్ధ పెట్టాల్సిన అవసరాన్ని గుర్తు చేస్తోంది. నిజానికి, ఇలాంటి జాతీయ స్థాయి సర్వే జరగడం ఇదే తొలిసారి. మేధావుల బృందమైన 'డాల్ బెర్గ్ అడ్వైజర్స్', స్వచ్ఛంద సంస్థ 'స్పోర్ట్స్ అండ్ సొసైటీ యాక్సలరేటర్' సంయుక్తంగా జరిపిన ఈ అధ్యయనం అనేక ఆందోళనకరమైన ధోరణులను వెల్లడించింది. మన దేశంలో వయోజనుల్లోని కాస్తంత పెద్దవారిలో 48 శాతం మంది ఆటల లాంటి శారీరక శ్రమ చేసేందుకు తమ వయసు మీద పడింది అనేస్తున్నారట. ఇంకా చిత్రం ఆటలు ఆడపిల్లలకు సురక్షితం కాదన్న అభిప్రాయంలో 45 శాతం మంది ఉన్నారట. అలాగే, శారీరక శ్రమ చేయడం ఋతుస్రావ మహిళలకు నష్టదాయకమనీ, ఒంటికి దెబ్బలు తగిలితే వివాహ అవకాశాలు దెబ్బ తింటాయనీ, భౌతిక శ్రమ వల్ల పెళ్ళయిన అమ్మాయిలకు గర్భస్రావం అవుతుందనీ... ఇలా రకరకాల దురభిప్రాయాలు నెలకొన్నాయి. గ్రామీణ ప్రాంతాలతో పోలిస్తే పట్టణ ప్రాంతాల్లో... అలాగే పురుషులతో పోలిస్తే మహిళల్లో శారీరక శ్రమ బాగా తక్కువవడం గమనార్హం. దీనికి కారణాలు లేకపోలేదు. శారీరక శ్రమ చేసేందుకు అనుకూలంగా ఉద్యానాలు, మైదానాల లాంటి బహిరంగ ప్రదేశాలు పట్టణాల్లో కరవై పోయాయి. అందువల్ల గ్రామాలతో పోల్చి చూసినప్పుడు పట్టణాల్లో శారీరక శ్రమ రాహిత్యం రెట్టింపు ఉంటోంది. నగర జనాభా మరీ అతి సున్నితంగా తయారైంది. ఇక, మన భారతీయ మహిళల్లో... నూటికి 75 మందికి రకరకాల ఇంటిపనుల్లోనే సమయమంతా గడిచిపోతుంది. ఫలితంగా వారికి వ్యాయామం చేసేందుకు తీరిక దొరకని పరిస్థితి. ఈ కారణాలన్నీ కలిసి కొంప ముంచుతున్నాయి. జీవనశైలి వ్యాధులకు దారి తీస్తున్నాయి. చాలామంది రోజూ నడుస్తున్నామంటారు. నడక వల్ల ప్రయోజనాలు ఉన్నాయి కానీ, ఆరోగ్యవంతమైన శరీరానికి అదొక్కటే సరిపోదని నిపుణుల ఉవాచ. తాజా సర్వే ఒక్కటే కాదు... ప్రతిష్ఠాత్మక 'లాన్సెట్' పత్రికలో ఇటీవలే ప్రచురితమైన మరో అధ్యయనం సైతం భారతీయ వయోజనుల్లో నూటికి 50 మంది శారీరకంగా తగినంత శ్రమ చేయట్లేదని పేర్కొంది. అంతంత మాత్రపు శారీరక శ్రమతోనే వయోజనులు సరిపెట్టుకొంటున్న ధోరణి ఉన్నతాదాయాలుండే ఆసియా పసిఫిక్ ప్రాంతంలో ప్రధానంగా కనిపిస్తోంది. ఆ తరువాత రెండోస్థానంలో దక్షిణాసియా ప్రాంతం నిలిచింది. ఇది ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) సహా పలువురు అంతర్జాతీయ శాస్త్రవేత్తల బృందం చెబుతున్న మాట. ఆందోళనకరమైన అంశం ఏమిటంటే... మన దేశంలోని వయోజనుల (కనీసం 18 ఏళ్ళు, ఆపైన ఉన్నవారి)లో పెద్దగా శారీరక శ్రమ చేయని సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. 2000 నాటికి అలాంటివారు 22 శాతం పైచిలుకు ఉంటే, 2010 నాటికి వారు 34 శాతం దాకా పెరిగారు. 2022 నాటికి 50 శాతం దాకా చేరారు. ఇలాగే కొనసాగితే... 2030 నాటికల్లా ఇలాంటివాళ్ళు ఏకంగా 60 శాతానికి చేరతారని అంచనా. ఇది శారీరక, మానసిక ఆరోగ్యపరంగానే కాదు... సామాజికంగానూ ప్రమాదఘంటికే! రోజూ బద్ధకంగా, శారీరక శ్రమ లేకుండా గడిపేస్తుంటే... మధుమేహం, గుండెజబ్బు వచ్చే ముప్పుంది. నిజానికి, ఎంతసేపూ కదలకుండా కూర్చొనే జీవనశైలి, శారీరక శ్రమ అంతకంతకూ తగ్గిపోవడం వల్ల ప్రపంచమంతటా ఈ జబ్బుల బారినపడుతున్నవారు పెరుగుతున్నారు. ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలపై భారం పడుతోందని డబ్ల్యూహెచ్ఓ మాట. అంతేకాదు... ఈ బద్ధకపు జీవన విధానం వల్ల మన దేశంలో దాదాపు 25.4 కోట్లమందికి పైగా స్థూలకాయంతో, 18.5 కోట్ల మంది దాకా 'చెడు కొలెస్ట్రాల్'తో బాధపడుతున్నట్టు వెల్లడైంది. ఆరోగ్యానికే కాదు... దేశ ఆర్థిక బలిమికీ శారీరకంగా చురుకుదనం అత్యంత కీలకం. మన దేశ జనాభా మొత్తం శ్రమకు నడుంబిగిస్తే, 2047 నాటికి దేశ స్థూల జాతీయోత్పత్తి రూ. 15 ట్రిలియన్లు దాటిపోతుందని అంచనా. స్థూలకాయం, లాంటి జబ్బులు తగ్గడమే కాదు, వాటి కోసం ఖర్చు చేస్తున్న రూ. 30 ట్రిలియన్లు ఆదా అవుతాయి. లెక్కతీస్తే, ప్రపంచ జనాభాలో మూడింట ఒక వంతు మంది తగిన శారీరక శ్రమ చేయక చెరుపు చేస్తున్నారు, చేసుకుంటున్నారు. ఇక, డబ్ల్యూహెచ్ఓ ప్రమాణాల్ని బట్టి చూసినా శారీరక శ్రమరాహిత్యం అత్యధికంగా ఉన్న 195 దేశాల్లో భారత్ 12వ స్థానంలో నిలిచిందని 'లాన్సెట్' అధ్యయనం. రోజువారీ వ్యాయామంతో సమయం వృథా అనీ, ర్యాంకుల చదువులతోనే జీవితంలో పైకి వస్తామనీ, ఆటలు అందుకు ఆటంకమనీ భావించే తల్లితండ్రుల ఆలోచనా ధోరణి ఇకనైనా మారాల్సి ఉంది. మనమైనా, మన దేశమైనా పైకి రావాలంటే... మనుషుల శారీరక, మానసిక ఆరోగ్యమే కీలకం. ప్రభుత్వాలు అది గుర్తించి ఆటలతో మేళవించిన విద్యా ప్రణాళికను తప్పనిసరి చేయాలి. పౌరుల కోసం వ్యాయామ కేంద్రాల వసతులూ పెంచాలి. ఎందుకంటే, జీవన సౌందర్యమే కాదు... జగమంతటినీ లక్ష్మీనివాసంగా మార్చే మహత్తూ శ్రమశక్తిదే మరి!

## ఇసుక అక్రమ తవ్వకాలు, రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

రాయల్ జర్నలిజం (బాపట్ల ) సెప్టెంబర్ 13 : ఇసుక అక్రమ తవ్వకాలు మరియు రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ తుషార్ డూడి హెచ్చరించారు. ఎస్పీ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్ శుక్రవారం చీరాల మండలంలోని విజయ లక్ష్మి పురం గ్రామ పరిధిలో ఇసుక అక్రమ త్రవ్వకాలు జరిగిన ప్రదేశాలను పరిశీలించారు. ఇసుక అక్రమ త్రవ్వకాలను అడ్డుకోవడానికి తీసుకోవలసిన చర్యల గురించి పోలీస్, రెవెన్యూ ఇతర శాఖల అధికారులకు పలు సూచనలు చేసినారు. ఎస్పీ ఆదేశాలతో అడిషనల్ ఎస్పి చీరాల డిఎస్పి పి.జగదీష్ నాయక్, చీరాల రూరల్ సిఐ సత్యనారాయణ, చీరాల ఎమ్మార్వో గోపికృష్ణ, నీటిపారుదల శాఖ ఏ.ఇ పురుషోత్తం, సెబ్ సిఐ కర్ణ, చీరాల రూరల్ ఎస్సై శివకుమార్ లతో చీరాల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని విజయలక్ష్మి పురం గ్రామ పరిధిలోని స్ట్రైట్ కట్ కాలువ, మోడల్ స్కూల్ దగ్గరలో ఇటీవల అక్రమ ఇసుక తవ్వకాలు జరిగిన ప్రదేశాలను పరిశీలించారు. రెవెన్యూ, పోలీస్, నీటి పారుదల శాఖ అధికారులు సమన్వయంతో విధులు నిర్వహించి ఇసుక అక్రమ తవ్వకాలను పూర్తిస్థాయిలో కట్టడి చెయ్యాలని ఆదేశించారు. అక్రమ రవాణా జరగడానికి అవకాశం ఉన్న ప్రదేశాలలో పటిష్ట నిఘా ఉంచాలని, 24/7 పోలీస్, రెవెన్యూ, నీటిపారుదల శాఖ సిబ్బంది సంయుక్తంగా గస్తీ నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో ఇసుక అక్రమ తవ్వకాలు, రవాణాకు పాల్పడిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని



హెచ్చరించారు. ప్రభుత్వం సూచించిన స్టాక్ పాయింట్లలో నిబంధనల మేరకు ఇసుక లోడ్ చేసుకొని తగిన రసీదులతో రవాణా చేసుకోవాలన్నారు. పోలీసు అధికారులు ఇసుక అక్రమ రవాణా తవ్వకాలను కట్టడి చేసేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. గతంలో ఇసుక తవ్వకాలు జరిపిన వారిపై, ఇసుక అక్రమ రవాణాకు పాల్పడిన వారిపై నిఘా ఉంచాలన్నారు. ఎక్కడైనా ఎవరైనా ఇసుక అక్రమ తవ్వకాలు జరుపుతున్నారని సమాచారం తెలిసిన యెడల వెంటనే రెవిన్యూ అధికారులతో సమన్వయం చేసుకొని ఆ ప్రదేశానికి తక్షణం చెరుకోవాలన్నారు. అక్రమ తవ్వకాలు రవాణాకు పాల్పడుతున్న వారిపై నూతన చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను ఆదేశించారు.

## గణనాథ వర్షాలు కురిపించి ప్రజలందరూ సుభిక్షంగా ఉండేలా చూడయ్యా

*-కరువు నేల కరుణించి రైతుల పంటలను కాపాడువయ్యా*

*-లక్కిరెడ్డిపల్లె టౌన్ పరిధిలోని వినాయక ప్రతిమ వద్ద ప్రత్యేక పూజలతో పాటు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన ఎంపీపీ సుదర్శన్ రెడ్డి కుటుంబ సభ్యులు*



(లక్కిరెడ్డిపల్లె )రాయల్ జర్నలిజం ఆగస్టు13: గణనాథ వర్షాలు కురిపించి ప్రజలందరూ సుభిక్షంగా ఉండేలా చూడయ్యా అంటూ లక్కిరెడ్డిపల్లె టౌన్ పరిధిలోని వినాయక ప్రతిమ వద్ద అన్నమయ్య జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షులు మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి, మద్దిరేవుల సురేంద్రనాథ్ రెడ్డి కుటుంబ సభ్యులు శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కీర్తిశేషులు విశ్రాంత ఉపాధ్యాయులు మద్దిరేవుల వెంకట్ రెడ్డి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. లక్కిరెడ్డిపల్లె ప్రధాన అర్చకులు హరి స్వామి ఆధ్వర్యంలో మద్దిరేవుల వారి కుటుంబ సభ్యులకు అర్చన తో పాటు పూజాది కార్యక్రమా లు నిర్వహించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. కమిటీ నిర్వా హకులు దుశాల వాళ్ళతో వారిని సత్కరి ంచారు. ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకొని ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యులు సయ్యద్ అమీర్, వైస్ ఎంపీపీ సుబ్బరాయుడు, సర్పంచులు సిద్ధక నాగిరెడ్డి, జనార్దన్ రెడ్డి, ఉప సర్పంచ్ లు రాజారెడ్డి , సంజీవరెడ్డి , మాజీ ఎంపీటీసీలో రామ్మోహన్ శెట్టి, శ్రీనివాసులు,రవి ఆచారి,అశోక్ రెడ్డి, నాగేంద్ర బాబు,సభాపతి నాయుడు పాల్గొన్నారు.

**కోలాహలం నడుమ నిమజ్జనం ...**

భక్తుల కోలాహలం నడుమ మండలంలోని శంకర్ నాయుడు వీధి లో ఏర్పాటు చేసిన వినాయక ప్రతిమ వద్ద లక్కిరెడ్డిపల్లె ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి , వైస్ ఎంపీపీ సుబ్బరాయుడు, ఎంపీటీసీ కోదండ శ్రీలత శంకర్ నాయుడు లు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జగన్నాథ నాయుడు ఆధ్వర్యంలో శుక్రవారం వినాయక ప్రతిమను నిమజ్జనానికి తరలించారు. వినాయక ప్రతిమలను 7వ రోజు గ్రామస్తులు , వినాయక కమిటీ సభ్యులు గణనాధులను బాణాసంచా నడుమ, డిజె నృత్యాలు, కోలాటం తో యువత నిమజ్జనానికి తరలించారు. బ్యాండ్ మేళాలు, చెక్కభజన వంటి అనేక సాంస్కృతిక కార్యక్రమాలు నడుమ వినా యక ప్రతిమల ఊరేగింపు అంగరంగ వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో యువత, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వరద బాధితులకు సిద్ధవటం మండల టిడిపి నాయకుల భారీ సాయం



(సిద్ధవటం) రాయల్ జర్నలిజం సెప్టెంబర్ 13: ఇటీవల విజయవాడలో జరిగిన బుడమేరు విధ్వంసంలో సర్వస్వం కోల్పోయి పలు రకాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న విజయవాడ పరిసర ప్రాంత బాధితుల సహాయార్థం ఏపీ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి పిలుపు మేరకు రాజంపేట నియోజకవర్గం సిద్దవటం మండల తెలుగుదేశం పార్టీ తరుపున మండలాధ్యక్షులు మోహన్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ దశరథనాయుడు గార్ల ఆధ్వర్యంలో మండలంలోని పలు టీడీపీ నాయకుల నుండి తమవంతు సాయంగా రూ. 4,43,000 లు సేకరించి సదరు మొత్తాన్ని సీఎం రిలీఫ్ ఫండ్ కు ముఖ్యమంత్రి గారి సమక్షంలో చెక్కుల రూపంలో అందివ్వడం జరిగింది. ఈ సందర్భంగా. విపత్తులు ఎవరికైనా వస్తాయని, వచ్చినపుడు ఎవరు స్పందించి భాధితులకు చేయూతను అందివ్వడం చేయగలరో వారిని ఆ భగవంతుడు కూడా ఆదుకుంటాడని ఈ కోవలో తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ ముందుంటుందని, వరద భీబత్సమునకు గురై ఎన్నో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు చేతనైన సాయం చేయవలసినది పోయి ప్రభుత్వం పైన విషం చిమ్మడం వైసీపీ పార్టీ అధినేతకు తగదని మండల అధ్యక్షులు శనివారపు మోహన్ రెడ్డి గారు అన్నారు. అదేవిధంగా ఈ సేకరణ లో భాగమైన ప్రతిఒక్కరికి ముఖ్యమంత్రి గారు శుభాకాంక్షలు తెలియజేశారని మోహన్ రెడ్డి గారు వివరించారు.

## ఇలియాస్ బాష మృతిపట్ల శ్రీకాంత్ రెడ్డి సంతాపం



రాయల్ జర్నలిజం సెప్టెంబర్:13(రాయచోటి): మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష తండ్రి ఇలియాస్ బాష అనారోగ్యం తో శుక్రవారం ఉదయం 10 గంటలకు మృతి చెందారు. ఇలియాస్ బాష మృతిపట్ల వైఎస్ఆర్ సీపీరాష్ట్ర ప్రధాన కార్యదర్శి ,మాజీ ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి సంతాపం తెలిపి, వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ఆకాంక్షించారు. వారి కుటుంభ సభ్యులును ఫోన్ ద్వారా పరామర్శించారు.

## ముస్లింల ఆస్తులను కాజేయాలనే వక్ఫ్ సవరణ బిల్లు...

### క్యు ఆర్ కోడ్ ద్వారా జాయింట్ పార్లమెంటరీ కమిటీకి ఫిర్యాదు

రాయల్ జర్నలిజం, (రాయచోటి,) సెప్టెంబర్ 13:కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ్ సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ సహారా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో నిన్నటి దినం నుండి ఠాన సర్కిల్ వద్ద ఉన్న జామియా మసీదు ఎదురుగా టెంట్ ఏర్పాటు చేసి పట్టణ ప్రజల ద్వారా ఆగస్టు 8వ తేదీన కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ్ సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ క్యూఆర్ కోడ్ ఏర్పాటు చేసి దాని ద్వారా జాయింట్ పార్లమెంటరీ కమిటీకి ఫిర్యా దులు అందిస్తున్న విషయం అందరికి విదితమే. వారు చేస్తున్న నిరసన కార్యక్రమానికి మద్దతు తెలిపారు అన్నమయ్య జిల్లా వైఎస్సార్ సీపీ మైనార్టీ అధ్యక్షులు బేపారి మహ్మద్ ఖాన్,వైస్ చైర్మన్ ఫయాజూర్ రహ్మాన్, కౌన్సలర్లు అన్నా సలీం, ఫయాజ్ అహ్మద్, షబ్బీర్ అహ్మద్, జాకీర్ తో పాటు పట్టణ అధ్యక్షుడు రియాజు రెహ్మాన్, బేపారి జబి బుల్లాఖాన్ తదితరులు. తమ సెల్ ఫోన్ లతో క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి దాని ద్వారా జాయింట్ పార్లమెంటరీ కమిటీకి ఫిర్యాదు చేయడం జరిగింది.



ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వక్ఫ్ చట్టంలో ఇలాంటి సవరణలు ముస్లిం మైనార్టీలకు అవసరం లేదని ,ఉన్న చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలని వారు డిమాండ్ చేశారు. చట్ట సవరణ ద్వారా వక్ఫ్ ఆస్తులను కార్పొరేట్ సంస్థలకు కేటాయించి ముస్లింల ఆస్తులను అన్యాక్రాంతం చేయాలని బిజెపి ప్రభుత్వం కుట్ర పన్నుతోందని వారు ఆరోపించారు. ముస్లింల మనోభావాలు దెబ్బ తినకుండా ఉన్న చట్టాలను అమలు చేయాలని లేని పక్షంలో ఆందోళన కార్యక్రమా లు చేపడతామని ఈ సందర్భంగా వారు హెచ్చరిం చారు.

## మోడీ ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం

*ఆయుష్మాన్ భారత్ జన ఆరోగ్య యోజన విస్తరణకు ఆమోదం తెలిపిన కేంద్ర మంత్రివర్గం*

(రాజంపేట) రాయల్ జర్నలిజం సెప్టెంబర్ 13: పోతు గుంట రమేష్ నాయుడు రాజంపేటలోని తన స్వగృహంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద్యాల జిల్లా ఇంచార్జ్ పోతుగుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం ఆయుష్మాన్ భారత్ జన ఆరోగ్య యోజన విస్తరణకు ఆమోదం తెలిపిన కేంద్ర మంత్రివర్గం. 3వేల 437 కోట్లరూపాయలతో వృద్ధులకు వైద్యం అందించాలనే కేంద్రం నిర్ణయం అభినందనీయం .70 ఏళ్ల వృద్ధులకు ఆయుష్మాన్ భారత్ కింద ఉచిత వైద్యం. 4.5 కోట్ల కుటుంబాల్లో 6 కోట్ల సీనియర్ సిటిజన్లకు లబ్ధి. ఆయుష్మాన్ భారత్ కింద రూ. 5లక్షల వరకు సాయం ! ఈ సందర్భంగా నరేంద్ర మోడీ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు ఇప్పటికే ప్రధానమంత్రి



ఆయుష్మాన్ భారత్ కింద 5 లక్షల రూపాయలు భద్రతతో దేశంలో ఎక్కడైనా చూపిచ్చుకునే అవకాశం ఉన్న విషయం మనకు తెలిసింది దానికి అదనంగా ఇది 70 సంవత్సరాల పైబడిన వారికి చేయడం ఎంతోమందికి ఇది ఉపయోగకరమైన నిర్ణయమని ఈ సందర్భంగా నరేంద్ర మోడీ ప్రత్యేక కృతజ్ఞతలు అభినందనలు తెలిపారు

## పోలీస్ సిబ్బంది ప్రజల మధ్య ఉంటూ నేరాలు జరగకుండా చూడాలి: జిల్లా ఎస్పీ వి. విద్యాసాగర్ నాయుడు

రాయల్ జర్నలిజం, (రాయచోటి,) సెప్టెంబర్13:పోలీస్అధికారులు, సిబ్బంది ప్రజల మధ్య ఉంటూ నేరాలు జరగకుండా చూడాలని జిల్లా ఎస్పీ వి. విద్యాసాగర్ నాయుడు పేర్కొన్నారు. గురువారం అన్నమయ్య జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు రాయచోటి సబ్ డివిజన్ పోలీసు అధికారులతో నేర సమీక్ష సమావేశం ను ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫ్రెండ్లీ పోలిసింగ్ పై దృష్టి ఉంచాలని, విజిబుల్ పోలీసింగ్ పై పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రసల్ సిస్టం లో వచ్చే ఫిర్యాదులు ప్రాధాన్యతనిస్తూ చట్టపరిధిలో నిర్ణిత సమయంలో పరిష్కరించాలని ఆదేశించారు. పట్టణంలో, గ్రామాలలో స్కూల్లో వద్ద, కళాశాల వద్ద, ముఖ్యమైన కూడళ్ళలో, పట్టణ శివారులలో నేరాలు జరిగే ప్రదేశాలను గుర్తించి వాటి నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. హైవే ప్రాంతాలు ఎక్కువగా ఉన్నందున రోడ్డు ప్రమాదాలు జరగకుండా నివారణ చర్యలు తీసుకోవాలని అందులో భాగంగా బ్లాక్ పాయింట్స్ వద్ద స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేసి, మలుపు లలో, ముఖ్యమైన ప్రాంతాలలో సిగ్నల్ బోర్డ్స్ ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. హైవే మొబైల్స్ సహకారంతో హైవేలలో జరిగే దొంగతనాలపై నిఘా ఉంచి నివారణ చర్యలు తీసుకోవాలన్నారు. పట్టణాలు, గ్రామాలలో నేరాలు జరగకుండా కమ్యూనల్ గొడవలు జరగకుండా సైబర్ క్రైమ్, రోడ్డు ప్రమాదాలు, భూతగాదాలు , గంజాయి, అక్రమ మద్యం మొదలగునవి జరగకుండా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగతనాల నివారణ కొరకు రాత్రిపూట పగటిపూట బీట్ లను పెంచి పాత నేరస్తులు యొక్క కదలికలన, జైల్ రిలీజర్స్ యొక్క కదలికలను కనిపెడుతూ పాత నేరస్తులపై



గట్టి నిఘా ఉంచి నేరాలను అరికట్టాలన్నారు. ఏదైనా నేరం జరిగిన తర్వాత దర్యాప్తు చేయడం కంటే జరగకుండా ముందుగానే తగిన చర్యలు తీసుకొని ప్రజలకు మెరుగైన సేవలను పోలీస్ సిబ్బంది అందించాలన్నారు. ప్రతిరోజు అధికారులు విజిబుల్ పోలీసింగ్ నిర్వహిస్తూ ట్రాఫిక్ నియమ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై జరిమానాలను విధించాలని, హెల్మెట్ వాడకం పై ఎక్కువగా అవగాహనను కల్పించాలని, స్కూల్స్ కాలేజీల వద్ద ఈవ్ టీజింగ్ నిర్మూలన కొరకు స్కూల్ వద్ద గట్టిగా ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పోక్సో కేసులు, మహిళలపై జరుగుతున్న నేరాలపై ప్రత్యేక దృష్టి సారించి, కేసులు దర్యాప్తును వేగవంతం చేసి, నిర్ణీత గడువులోపు సంబంధిత కోర్టులో చార్జ్ షీట్ దాఖలు చేయాలన్నారు. ప్రాపర్టీ కేసులు విషయంలో ప్రత్యేక దృష్టి సారించి, ప్రత్యేక బృందాలుగా ఏర్పాటు చేసి, బాధితులు పోగొట్టుకున్న సొమ్మును రికవరీ చేసి అందించాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ నెల 14 న జరగనున్న జాతీయ మెగా లోక్ అదాలత్ కార్యక్రమం గురించి కక్షిదారులు అవగాహన కల్పిస్తూ ఇరు పక్షాల వారికి కౌన్సిలింగ్ నిర్వహించి వీలు అయినంత వరకు ఎక్కువగా కేసు లను పరిష్కారం అయ్యే విధంగా వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. గ్రామాలపై పట్టు ఉన్న అధికారులు, ఇరువర్గాల వారికి అవగాహన కల్పించి కేసులు పరిష్కారం అయ్యే విధంగాచూడాలన్నారు. జాతీయ లోక్ అదాలత్‌లో రాజీ చేయదగిన క్రిమినల్, సివిల్, రోడ్డు ప్రమాదాలు, కుటుంబ తగాదాలకు సంబంధించిన కేసులలో ఇరుపక్షాల సమ్మతితో వారి వారి కేసులను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కోర్టు నందు కేసులు పెండింగ్లో ఉన్న కక్షిదారులు వారి కేసులను లోక్ అదాలత్‌లో రాజీద్వారా పరిష్కరించు కొనే విధంగా చర్యలు చేపట్టాలని, కేసులు రాజీ ద్వారా పరిష్కరించుకుంటే కోర్టుల చుట్టూ ఏళ్ల తరబడి తిరిగే శ్రమ, సమయం తగ్గుతుందని, ఇరు పక్షాల మధ్య స్నేహపూరిత సంబంధాలు ఉంటాయని వారికీ తెలియజేయాలని సూచించారు. కేసుల విషయంలో వారికీ వున్న అపోహలు తొలగించాలని, వారి సమ్మతితో ఇరు వర్గాల వారిని ఒప్పించి రాజీ చేయడం వల్ల పోలీసులపై ప్రజల్లో మంచి అభిప్రాయం ఏర్పడుతుందని ఆయన అధికారులకు సూచించారు. అసాంఘిక కార్యకలాపాలను అరికట్టాలి. చైన్ స్నాచింగ్స్ జరిగేందుకు అవకాశం ఉన్న ప్రాంతాలను గుర్తించి, అవసరమైన చోట సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ నేర సమీక్ష సమావేశంలో రాయచోటి ఇన్చార్జి డిఎస్పీ సుధాకర్ , రాయచోటి సబ్ డివిజన్ పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ ప్రజలకు ప్రభుత్వ అధికారుల ద్వారా ఉత్తమమైన సేవలు అందిస్తాం

## ఆర్టీసీ, ఏరియా వైద్యశాల తో పాటు వివిధ ప్రభుత్వ శాఖలలో త్వరలోనే సమావేశాలు ఏర్పాటు చేస్తాం..

## పార్కుల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేశాం...: ద్వి చక్ర వాహన దారులు హెల్మెట్ ధరించడం సురక్షితం



రాయల్ జర్నలిజం (బాపట్ల ) సెప్టెంబర్ 13 : బాపట్ల:నియోజకవర్గంలో అధికారులు ఎవరైనా ప్రజలకు పారదర్శకత పాలన అందించాలని వేగేశన నరేంద్ర వర్మ రాజు అన్నారు. శుక్రవారంతో ప్రభుత్వ ఏర్పడి 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా బాపట్ల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. గత నాలుగు పర్యాయములుగా నియోజకవర్గంలో వివిధ పార్టీలను గెలిపించిన ప్రజలు తాను పోటీ చేసిన సమయంలో తనను అఖండ మెజార్టీతో గెలిపించిన బాపట్ల నియోజకవర్గ ఓటర్ల కు బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు అయిన సందర్భంలో ప్రజలకు సేవలు అందించడంతోపాటు, అధిక వర్షాలతో విజయవాడ ప్రాంతాలతో పాటు వివిధ ప్రాంతాలు మునిగిపోయి ప్రజలు అల్లాడిపోయిన సందర్భంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యంలో వరద బాధితులకు పార్టీ నాయకులు మంత్రులు,ఎమ్మెల్యేలు,వివిధ సంఘాల నాయకులుస్వచ్ఛంద సంస్థలు ప్రజలకు సేవ చేయడం చాలా సంతోషన్ని కలిగిస్తుందని అన్నారు. వారంలో ఆరు రోజులు నియోజవర్గ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండడంతో పాటు వార్డులలో గ్రామాలలో పర్యటన చేసి స్వయంగా ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కరిస్తానన్నారు. సోమవారం, మంగళవారం బాపట్ల ప్రధాన తెదేపా కార్యాలయంలో ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు అందుబాటులో ఉండి ప్రజల అర్జీలను స్వీకరిస్తానని, బుధవారం బాపట్ల రూరల్ పార్టీ నాయకులతో పార్టీ కార్యాలయంలో ఉండడంతోపాటు, గురువారం కర్లపాలెం పార్టీ కార్యాలయంలో, శుక్రవారం పిట్టలవానిపాలెం పార్టీ కార్యాలయంలో ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు. వారంలో ఒకరోజు గ్రామాలు మరియు పట్టణంలోని వార్డులలో పార్టీ నాయకులతో,అధికారులతో కలిసి నాలుగు గంటల పాటు పర్యటన చేస్తున్నట్లు వివరించారు. అసెంబ్లీ సమావేశాలలో తప్ప మిగిలిన రోజులలో నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటున్నట్లు పేర్కొన్నారు. బ్యూటీ బాపట్ల నియోజకవర్గంగా తయారు చేసి ప్రజలకు ఉత్తమమైన సేవలు అందించాలనే ఆలోచన విధానంతో ముందుకు వెళుతున్నానని, ఆర్టీసీ, బాపట్ల ఏరియా వైద్యశాల వివిధ ప్రభుత్వ శాఖలలో త్వరలోనే సమావేశాలు ఏర్పాటు చేసి ప్రభుత్వ అధికారుల ద్వారా ఉత్తమమైన సేవలను ప్రజలకు అందిస్తామని చెప్పారు. నియోజకవర్గంలో రహదారుల మరమ్మత్తులు చేయిస్తానని ఇప్పటికే మంత్రి దృష్టికి తీసుకు వెళ్లడంతో పాటు త్వరలో మరమత్తులకు నిధులు వచ్చే విధంగా కృషి చేస్తానని తెలిపారు. బాపట్లలో ఉన్న మెడికల్ కళాశాల పనులు త్వరలో ప్రారంభమవుతాయని బాపట్ల కేంద్రంగా కార్పొరేట్ స్థాయిలో వైద్యం అందుతుందని వివరించారు. పురపాలక సంఘ పరిధిలో ఉన్న పార్కుల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేశామని, మార్కెట్ యార్డు వద్ద ఉన్న పురపాలక సంఘ స్థలాన్ని కూడా త్వరలోనే నూతన పార్కుగా ఏర్పాటు చేస్తున్నామని, పేరం గరుడ చలం నాయుడు తూర్పు సత్రం స్థలాన్ని లీజుకి తీసుకొని అక్కడ కూడా పార్కు ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. ప్రధానంగా ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, కారు నడిపేవారు సీటు బెల్ట్ ధరించాలన్నారు. అత్యధిక సంఖ్యలో యువత ద్విచక్ర వాహనాలపై వెళుతూ రోడ్డు ప్రమాదాలకు గురై తలకు గాయాలై మరణిస్తున్నారని, హెల్మెట్ ధరించడం వలన తలకు గాయం కాకుండా మరణించకుండా ఉంటారని వివరించారు.

# రాయచోటిలో అంతర్జాతీయ స్థాయి హాకీ స్టేడియం



రాయల్ జర్నలిజం, రాయచోటి, సెపెంబర్13:అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణం నందు అంతర్జాతీయ హాకీ స్టేడియం స్టేడియం నిర్మాణం కోసం కృషి చేస్తున్నట్లు అన్నమయ్య జిల్లా సెక్రెటరీ విడగొట్టు నాగేశ్వరావు తెలియజేశారు. శుక్రవారం మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారిని కలిసి రాయచోటి పట్టణం నందుహాకీ స్టేడియం నిర్మాణానికి కృషి చేయాలని కోరగా మంత్రి స్పందిస్తూ తప్పనిసరిగా అంతర్జాతీయ స్థాయి హాకీ స్టేడియం స్టేడియం ఆయన నిర్మాణానికి కృషి చేద్దామఈ విషయంతో కలెక్టర్ గారితో కూడా మాట్లాడే స్థల సేకరణ చేద్దామనితనతో అన్నట్లు తెలియజేశారుదాదాపు బాలబాలికలు 120 మంది క్రీడాకారులు ఆడుతున్నట్లు వాళ్లకుసరైన సౌకర్యాలు లేనందున గ్రౌండ్‌లేనందున పూర్తిస్థాయి హాకీ క్రీడప్రదర్శన చేయలేకపోతున్నా రాష్ట్ర జాతీయ స్థాయిలోవెనకబడిపోతున్నట్లు మంత్రిగారి దృష్టికి సెక్రెటరీ తీసుకెళ్లారుఅందువలన తప్పనిసరిగారాయచోటి నందు హాకీ స్టేడియం నిర్మాణానికకృషి చేస్తామని ఆయనఅన్నారు.

# కొనసాగుతున్న వినాయక నిమజ్జన కార్యక్రమాలు: కోట కింద వీధి మరియు గజ్జలవారిపల్లి



రామసముద్రం సెప్టెంబర్ 13 రాయల్ జర్నలిజం: రామసముద్రం మండల కేంద్రంలోని కోట వీధి, గజ్జలవారిపల్లె మరియు పలు గ్రామాలలో శుక్రవారం అంగరంగ వైభవంగా వినాయకుని నిమజ్జనం జరిగింది,యువకులు ఎంతో సంతోషంగా రంగులు చళ్ళుకొని విఘ్నేశ్వర్లను ఊరేగింపు చేశారు,అంబేద్కర్ సర్కిల్ నందు బాణా సంచాలు కాల్చి బళ్లారి డ్రమ్స్ వాయిధ్యాలు మధ్యయువకులు డాన్స్ వేసుకొని మహా గణపతి స్వామిని ఊరేగింపు చేశారు, మహిళలు రంగులు చళ్ళుకొని సంతోషంగా వినాయకుని నిమజ్జనం ప్రశాంతంగా ఎలాంటి సంఘటనలు జరగకుండా ఎస్సై వెంకట సుబ్బయ్య పోలీస్ సిబ్బంది పర్యవేక్షణలో చెరువులో ఘనంగా స్వామివార్లను నిమర్జనం నిర్వహించారు. ఈ వేడుకలో పాల్గొన్నా కోటవీధి, గజ్జలవారిపల్లె పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.నిమర్జనం లో పాల్గొన్నాభక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# నారా లోకేష్ బాబును కలిసిన ఎస్ ఎం డి ముస్తాక్ హుస్సేన్



రాయల్ జర్నలిజం (రాయచోటి) సెప్టెంబర్ 13 : ప్రముఖ వైద్యులు,ఉర్దూ అకాడమీ మాజీ చైర్మన్ డాక్టర్ దాదాసాహెబ్ కుమారుడు,రాయచోటి నియోజకవర్గ మైనార్టీ నేత,టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఎస్ఎండి ముస్తాక్ హుస్సేన్ శుక్రవారం రాష్ట్ర ఐటీ,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన విజయవాడలోని సచివాలయంలోఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డితో కలిసి నారా లోకేష్ బాబును మర్యాదపూర్వకం కలసిరాయచోటి నియోజకవర్గంలో ప్రజలు ప్రధానంగా ఎదుర్కొంటున్న పలు రకాల సమస్యలను లోకేష్ బాబు దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారంపై చర్చించారు.మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి నేతృత్వంలో రాయచోటి నియోజకవర్గంతో పాటు అన్నమయ్య జిల్లా అభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలని లోకేష్ బాబును కోరారు.

# వరద బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన మంత్రి గొట్టిపాటి



రాయల్ జర్నలిజం,విజయవాడ: రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్, విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమా మహేశ్వరరావు తో కలిసి విజయవాడలోని సింగ్ నగర్ లో పర్యటించారు. వరద ప్రభావిత ప్రాంతాలు అయిన పలు డివిజన్లలోని సుమారు 3,500 కుటుంబాలకు మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి కుమారుడు విఘ్నేశ్ రెడ్డి బాధితుల కోసం పంపిన నిత్యవసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవి కుమార్ మాట్లాడుతూ ... చరిత్రలో ఎన్నడూ లేని విధంగా వరదలు విజయవాడను ముంచెత్తాయి. ఇంత విపత్తు సంభవించినప్పటికీ చంద్రబాబు నాయుడు ముందు చూపుతో సమర్ధవంతంగా ఎదుర్కొన్నాము. సీఎం చంద్రబాబు నాయుడు కలెక్టరేట్ లో ఉంటూ... మంత్రులను, అధికార యంత్రాంగాన్ని ఎప్పటికప్పుడు సమన్వయం చేస్తూ బాధితులకు అండగా నిలిచారు. వరదలతో నష్టపోయిన వారిని ప్రభుత్వం తప్పకుండా ఆదుకుంటుంది. ఇందుకు సంబంధించి వరద నష్టం అంచనాకు కూడా ప్రత్యేక బృందాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసినట్లు మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. అంచనాలు పూర్తి కాగానే పరిహారం అందిస్తామని అన్నారు. వరద బాధితులకు సాయంగా కందుల విఘ్నేశ్ రెడ్డి నిత్యవసర సరుకులను పంపిణీకి ముందుకు రావడంపై మంత్రి అభినందించారు.

# లంక గ్రామాలలోని నష్టాన్ని సర్వేలో క్షుణ్ణంగా నమోదు చేయాలి



రాయల్ జర్నలిజం (బాపట్ల) సెప్టెంబర్ 13 : వరద విపత్తుతో దెబ్బతిన్న గృహాల సర్వే పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ఆదేశించారు. లంక గ్రామాలలో ఇంటింటా సర్వేపై స్థానిక కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుంచి అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బందితో శుక్రవారం ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు. కృష్ణా నది వరదకు బాపట్ల జిల్లాలోని లంక గ్రామాలు అధికంగా దెబ్బ తిన్నాయని కలెక్టర్ తెలిపారు. 24 లంక గ్రామాలలోని నష్టాన్ని సర్వేలో క్షుణ్ణంగా నమోదు చేయాలన్నారు. నష్టం అంచనాల సర్వే కొరకు అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించాలని ప్రభుత్వం సూచించిందన్నారు. ఇందుకోసం నూతన యాప్ ను ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. వరద ధాటికి దెబ్బ తిన్న ప్రతి ఇంటిని సర్వే సమయంలో ఫోటో తీయాలని, యాప్ ద్వారా సదరు ఇంటి యజమాని ఫోటోను తీసుకోవాలన్నారు. దెబ్బతిన్న గృహం వివరాలు స్పష్టంగా పొందుపరచాలన్నారు. ఆ ఇంటిలో టీవీ, ఫ్రిజ్ దెబ్బ తింటే వాటి కంపెనీ పేర్లతో సహా వివరాలు నమోదు చేయాలన్నారు. ఎవరివైనా వాహనాలు దెబ్బతింటే సర్వే యాప్ లో వాటి ఫోటోలు తీయాలని, సదరు వాహనం కంపెనీ పేరునూ నిక్షిప్తం చేయాలన్నారు. ప్రాథమికంగా 13 పక్కాగృహాలు దెబ్బతినగా, 163 కచ్చా గృహాలు, మరికొన్ని గృహాలు దెబ్బతిన్నాయన్నారు. జీవనోపాధి కోల్పోయి ఉంటే వాటి ఫోటోలను తీసి యాప్ లో పంపాలన్నారు. పశువుల కు సంబంధించిన షెడ్లు వివరాలు పొందుపర్చాలన్నారు. లంక గ్రామాలలో కొందరికి ఆధార్ కార్డులు, బ్యాంక్ ఖాతాలు లేవని అధికారులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. యుద్ధ ప్రాతిపదికన వారికి బ్యాంకు ఖాతాలు తెరిచి, ఆధార్ కార్డులు ఇప్పించాలని అధికారులను ఆదేశించారు. అధికారులు బాధ్యతగా విధులు నిర్వహించాలి, బాధితులకు మేలు జరిగేలా పనిచేయాలన్నారు. ప్రతి గంటకు ఎన్ని గృహాలు సర్వే పూర్తయ్యాయో వివరాలు పంపాలని ఆదేశించారు. సచివాలయాలలోని 11 మంది సిబ్బంది మొత్తం సర్వే పనుల్లో ఉండాలని ఆయన స్పష్టం చేశారు. వీక్షణ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, రేపల్లె ఆర్డిఓ హేలా షారోన్, తహసిల్దార్లు, ఎంపీడీవోలు, క్షేత్రస్థాయి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మొగలిఘాట్ రోడ్డు ప్రమాదం బాధాకరం

## వైసిపి మదనపల్లి ఇంచార్జ్ నిసార్ అహ్మద్



(మదనపల్లి) సెప్టెంబర్ 13 రాయల్ జర్నలిజం. చిత్తూరు - బెంగుళూరు మొగిలి ఘాట్ వద్ద హైవే పైన లారీ బస్సు ఢీకొనడంతో తీవ్ర ఘోర రోడ్డు ప్రమాదం చాలా బాధాకరమని మదనపల్లి వైఎస్సార్ సీపీ ఇంచార్జ్ నిసార్ అహ్మద్ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. దాదాపు 8 మంది మృతి చెందడంతో 30 మందికి పైగా తీవ్ర గాయాలు పాలయ్యారు. గాయపడిన వారు తొందరగా కోలుకోవాలని మృతి చెందిన ఎనిమిది మందికి ఒక్కొక్కరికి 10 లక్షల రూపాయలను ప్రభుత్వం వెంటనే చెల్లించి వారి కుటుంబాలను ఆదుకోవాలని తెలిపారు.ఈ దుర్ఘటన జరగడం చాలా బాధాకరమని అన్నారు. గాయపడిన వారు తొందరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

# మూడుపువ్వులు, ఆరు కాయలుగా రేషన్ బియ్యం దందా



రాయల్ జర్నలిజం (సంబేపల్లి) సెప్టెంబర్ 13బీ-రాయచోటి డివిజన్లో అక్రమ రేషన్ బియ్యం దందా జోరుగా కొనసాగుతుంది. ఆరోగ్య శ్రీ, ఇతర ప్రభుత్వ పథకాలు వస్తాయని అనర్హులైన వారు కూడా తెల్లరేషన్ కార్డులు తీసుకున్నారు. తెల్లరేషన్ కార్డుదారులందరికి ప్రభుత్వం ఉచితంగా బియ్యాన్ని రేషన్ దుకాణాల ద్వారా అందిస్తున్నది. ఈ బియ్యాన్ని పేదలు సద్వినియోగం చేసుకుంటుండగా, ఆర్థికంగా ఉన్నవారు మాత్రం దుర్వినియోగం చేస్తున్నారు. డబ్బులకు కక్కుర్తిపడి తీసుకున్న బియ్యాన్ని రేషన్ ముఠాలకు అప్పగిస్తున్నారు.రేషన్ మాఫియా ముఠాలు కొంతమందిని జీతాలకు నియమించుకుని ఇంటింటికి వెళ్లి రేషన్ బియ్యంను కేజీకి రూ.10ల చొప్పున లబ్దిదారుల నుంచి సేకరిస్తున్నారు. సేకరించిన బియ్యాన్ని రాయచోటి ప్రాంతానికి దగ్గరగా ఉన్న తమిళనాడు కర్ణాటక పొరుగు రాష్ట్రాలకు తరలిస్తున్నారు.రీ-సైక్లింగ్, పాలీషింగ్ చేసి అధిక ధరలకు కేజీ రూ.60 నుంచి 90 వరకు విక్రయిస్తున్నారు. అన్నమయ్య జిల్లాలో చాలా తక్కువ వర్షపాతం నమోదు కావడంతో కరువు సంభవించింది. పల్లెల్లో ఆహార కొరత ఏర్పడే పరిస్థితి ఉంది. గత ప్రభుత్వంలో ఒకటో తారీకు నుంచి 20వ తారీకు వరకు అందుబాటులో ఉన్న రేషన్ దుకాణాలు ప్రస్తుతం వారం లోపలే ముగిస్తుండడంతో అధికారుల చర్యలు తీసుకుని గ్రామీణ ప్రాంతాల్లో రేషన్ దుకాణాలు అందుబాటులో ఉండాలని గ్రామీణ ప్రజలు కోరుకుంటున్నారు

# రైతులు ప్రకృతి వ్యవసాయం పై మొగ్గు చూపేలా చర్యలు చేపట్టాలి

## జిల్లా వ్యవసాయ అధికారి బి.చంద్ర నాయక్




రాయల్ జర్నలిజం,(రాయచోటి,) సెప్టెంబర్13:రైతులు ప్రకృతి వ్యవసాయం పై మొగ్గు చూపేలా వ్యవసాయ సిబ్బంది చర్యలు చేపట్టాలనిజిల్లా వ్యవసాయ అధికారి బి .చంద్ర నాయక్ సూచించారు. స్థానిక ఎన్జీవో హెూం లో శుక్రవారం జిల్లాలోని వ్యవసాయ శాఖ అధికారులకు ప్రకృతి వ్యవసాయం పై ఒకరోజు కార్యశాల కార్యక్రమంలో ఆయన హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం పద్ధతులను వివరించి అలాగే శిక్షణా కార్యక్రమంలో అధికారులకు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది సమన్వయంతో పని చేయాలని , ప్రకృతి వ్యవసాయంలో తయారుచేసే వివిధ రకాల ద్రావణాలు , ఘన, ద్రవ , బీజమృతలను తయారు చేసి అలాగే పీఎండీస్, ఎటిఎం, A గ్రేడ్ మోడల్స్ ను సందర్శించి తెలుసుకోవడం జరిగిందన్నారు. అలాగే ప్రకృతి వ్యవసాయం చేసే రైతులతో వ్యవసాయ అధికారులు చర్చించి విధానాలను తెలుసుకున్నారు . ప్రకృతి వ్యవసాయం వలన మంచి ఆరోగ్యం, ఆహారం, మంచి లాభాలు రైతులు పొందవచ్చని తెలియచేశారు.ఈ కార్యక్రమం లోజిల్లా డిపిఎం ఎస్.వి.ప్రవీణ్ కుమార్, జిల్లా లోని ఏడీఏ లు మండల వ్యవసాయ అధికారులు , ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.



# నూతన ఎస్సై వెంకటసుబ్బయ్యని కలిసిన:టిడిపి నాయకులు



రామసముద్రం సెప్టెంబర్ 13 రాయల్ జర్నలిజం: రామసముద్రం మండల కేంద్రం లో పోలీస్ స్టాండ్ లో నూతనంగా బాధ్యతలు చేపట్టిన సబ్ ఇన్స్పెక్టర్ వెంకట సుబ్బయ్యను శుక్రవారం టిడిపి మండల అధ్యక్షుడు టిడిపి నాయకులు కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలిశారు. మండలంలో శాంతిభద్రతల పెద్దపీట వేయాలని తెలిపారు. ఎస్సై కు గజమాల దుశ్శాలతో ఘనంగా సన్మానించారు. ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.మండల అధ్యక్షుడు విజయ్ కుమార్ గౌడ్, టిడిపి నాయకులు ప్రదీప్ గౌడ్, బద్రీనాథ్,రమేష్, మాజీ జెడ్పిటిసిలు ముని వెంకటస్వామి,శివశంకర్,మాల మహానాడు అధ్యక్షుడు కృష్ణప్ప, సుబ్బు,శివకుమార్, డాక్టర్గణేష్,జావిద్ భాష, ఆంజప్ప,దినేష్,శీన, నారాయణస్వామి,గంగప్ప మేస్త్రి రామచంద్రప్ప,అన్సర్ బాష,జయరాజు, రామాంజులు, మాజీ సర్పంచ్ రెడ్డి శేఖర్, జన, శంకర్ రెడ్డి, రెడ్డప్ప,ఐ టి డి పి నాయకులు అశోక్ కుమార్,సుబ్బు,మహమ్మద్ భాష, షాను, శివా,నంద, పవన్ హరి తదితరులు పాల్గొన్నారు.

# యర్రజేనివారిపల్లి యూత్ ఆధ్వర్యంలో ఘనంగా వినాయకుని నిమర్జనం



కురబలకోట రాయల్ జర్నలిజం:-మండలంలోని యర్రజేనివారిపల్లి గ్రామస్తులు యువకులు. వినాయక చవితిని పురస్కరించుకుని ఐదు రోజులుగా ఊరి పెద్దల ఆధ్వర్యంలో అందరు ఆనందంగా ఊరిలో ఉత్సవాలు జరిపారు.వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా ఊరేగింపు రోజున లడ్డు వేలం పాట జరిగింది. అందులో యువకులు పాల్గొని ఒక లక్ష 16 వేల రూపాయలకు లడ్డును దక్కించుకున్న యువకుడు మహేష్ కుమార్ రెడ్డి. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారిలో ఎన్ బాలకృష్ణారెడ్డి. బి. గణేష్ కుమార్. ఆర్ రాజశేఖర్ రెడ్డి. గంగాధర. అభిషేక్ రెడ్డి. శరత్ కుమార్ రెడ్డి. వై. విజయ్ కుమార్ రెడ్డి. ఆర్. పవన్ కుమార్ రెడ్డి. కె. రామ్ కుమార్ రెడ్డి. ఆర్ మోహన్ రెడ్డి. ఎస్. బాలకృష్ణ. ఆర్. నాగేష్ రెడ్డి. వినోద్ కుమార్ రెడ్డి. మరియు యర్రజేనివారిపల్లి యూత్ మహిళలు, పిల్లలు పెద్దలు అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

# చైనాతో సంప్రదింపులు చేస్తున్న అజిత్ దోవల్

న్యూఢిల్లీ : దేశ రక్షణ సహా పలు ఇతర అంశాలలో ప్రధాని మోదీ తీసుకునే కీలక నిర్ణయాలలో కీలక పాత్ర వహించే వ్యక్తిగా అజిత్ దోవల్ కు మంచి గుర్తింపు ఉంది.మోదీ అప్పట్లో ఆర్టికల్ 370ని రద్దు చేసి జమ్మూకశ్మీర్ ను పూర్తిగా భారత్లో విలీన చేయడంలో ఆయన పాత్ర ఎంతో ఉందని చెబుతారు. అయితే ప్రస్తుతం రష్యా పర్యటనలో ఉన్న భారత జాతీయ భద్రతా సలహా దారు అజిత్ దోవల్ చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ తో భేటీ అయ్యారు. సెయింట్ పీటర్స్ బర్గ్ లో ఈ కీలక సమావేశం జరిగింది. గత కొన్ని సంవత్సరాలుగా చైనా భారత్ పై కవ్వింపు చర్యలకు పాల్పడుతోంది. సరిహద్దుల్లో కూడా ఉద్రిక్త వాతావరణాన్ని సృష్టిస్తో ంది. ఈ నేపథ్యంలో వీరిద్దరి భేటీ చర్చనీయాంశం అయింది. కాగా ఇద్దరి మధ్య చర్చలు సన్నిహిత వాతావరణంలో జరిగినట్లు తెలుస్తోంది.

**ఇరు దేశాల మధ్య సామరస్యం**

ఇరు దేశాల మధ్య శాంతియుత వాతావరణం నెలకునేలా కృషి జరగాలని ఇరు దేశాల రాయబార ప్రతినిధులు కోరుకున్నారు. బ్రిక్స్ దేశాల ఎన్ఎస్ఏల సదస్సు సందర్భంగా వీరిరువురూ భేటీ అయ్యారు. రష్యా పర్యటన ముగించుకుని గురువారం సాయంత్రం అజిత్ దోవల్ చైనాకు వచ్చారు. అక్కడ విదేశాంగ మంత్రి వాంగ్ యీతో భేటీ అయ్యారు. ఇరు దేశాల ప్రతినిధుల మధ్య చర్చలు సామరస్య పూర్వకంగా జరిగినట్లు సమాచారం. ముఖ్యంగా వాస్తవాధీన రేఖ గురించే ఇరు దేశాల మధ్య చర్చలు జరిగాయి. సాధ్యమైనంత తొందరలో ఈ సమస్యకు పరిష్కారం చూడాలని ఆ దిశగా ప్రయత్నాలు జరగాలని వివాదాస్పద ప్రదేశాలలో బలగాలు ఉపసంహరించుకోవాలని కోరాయి.

**4 వేల కి.మీ. భూమి ఆక్రమణ**

ఇటీవల కాంగ్రెస్ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మాట్లాడుతూ ఇప్పటికే నాలుగువేల చదరపు కిలోమీటర్ల భూమిని చైనా ఆక్రమించుకుందని చైనా ని డీల్ చేయడంలో ప్రధాని మోదీ విఫలమయ్యారని అన్నారు. చైనా ఆక్రమించుకున్న భూమి దాదాపు ఢిల్లీ విస్తీర్ణం అంత ఉంటుందని ఆరోపించారు. అజిత్ దోవల్, చైనా విదేశాంగ మంత్రితో జరిపిన కీలక భేటీతో చైనా, భారత మధ్య సత్సంబంధాలు నెలకొంటాయని అందరూ భావిస్తున్నారు.

# అమెరికాకు పుతిన్ ఫుల్ గా వార్నింగ్ ఇచ్చిపారేశారు



న్యూఢిల్లీ : గత కొంతకాలంగా అగ్రదేశాలైన అమెరికా, రష్యా దేశాల మధ్య ప్రచ్ఛన్న యుద్ధం కొనసాగుతోంది. రీసెంట్ గా అమెరికా అధ్యక్ష ఎన్నికలలో ట్రంప్ కు వ్యతిరేకంగా ఆయనపై అధ్యక్ష స్థానానికి పోటీ చేస్తున్న కమలా హ్యారిస్ గెలుపు తాను కోరుకుంటున్నానని..ఆమె రావాలని యావత్ ప్రపంచం కోరుకుంటోందని పుతిన్ వ్యాఖ్యలు చేశారు.దానిని సీరియస్ గా తీసుకున్న ట్రంప్ కూడా పుతిన్ కి బాగానే కౌంటర్ ఇచ్చారు. అమెరికా అంతర్గత వ్యవహారాలలో పుతిన్ జోక్యం ఏమిటని ఫైర్ అయ్యారు. అధ్యక్ష ఎన్నికలనేవి పూర్తిగా అమెరికా అంతర్గత వ్యవహారం అని ఈ విషయంలో ఎవరి జోక్యం తాము సహించబోమని వార్నింగ్ ఇచ్చారు. అంతేకాదు పుతిన్ తన పని తాను చేసుకోవడం బెటర్ అని కూడా వ్యాఖ్యానించారు.

**ఉక్రెయిన్ కు అనుకూల వ్యాఖ్యలు**

అమెరికా కూడా గత కొంతకాలంగా ఉక్రెయిన్ కు అనుకూల వ్యాఖ్యలు చేస్తోంది. రష్యా, ఉక్రెయిన్ ల మధ్య దాదాపు రెండున్నర సంవత్సరాలుగా దాడులు, ప్రతిదాడులు జరుగుతునే ఉన్నాయి. ఇటీవల ట్రంప్, కమలా హ్యారిస్ ల మధ్య డిబేటింగ్ చాలా ఆసక్తిగా సాగింది. కమలా హ్యారిస్ ని ఇరుకున పెడదామని ట్రంప్ ఒక ప్రశ్నను సంధించారు. రష్యా, ఉక్రెయిన్ మధ్య జరిగే యుద్ధంలో మీరు ఏ దేశం గెలవాలని కోరుకుంటున్నారు అని కమలా హ్యారిస్ ని కోరారు. అయితే కమలా హ్యారిస్ చాలా తెలివిగా సమాధానం చెప్పారు. తాను రష్యా–ఉక్రెయిన్ దేశాల మధ్య యుద్ధం ఆగిపోవాలని కోరుకుంటున్నానని చెప్పడంతో ట్రంప్ షాకయ్యారు. కమలా హ్యారిస్ నుంచి ఈ రకంగా సమాధానం వస్తుందని ఊహించలేదు. అందరూ కమలా హ్యారిస్ ట్రంప్ కు తగినట్లు డిబేటింగ్ లో సమాధానం చెప్పారని అభినందనలతో ముంచెత్తారు. అయితే రష్యా అధ్యక్షుడు పుతిన్ అమెరికా, నాటో దేశాలకు తనదైన శైలిలో గట్టిగా హెచ్చరికలు జారీ చేశారు. అమెరికా, నాటో దేశాలు ప్రపంచ యుద్ధాన్ని కోరుకుంటున్నాయని..ఒక వేళ అదే జరగాల్సి వస్తే తాను బెదరిపోనని..ఈ యుద్ధంలో అమెరికా దాని మిత్ర దేశాలు రష్యాపై దాడి జరపడం కోసం లాంగ్ రేంజ్ మిస్సైళ్లను గానీ, మరే ఇతర ఆయుధాలను గానీ ప్రయోగిస్తే తాము కూడా తగ్గేది లేదని వార్నింగ్ ఇచ్చారు.

**యుద్ధానికి సిద్ధమేనా?**

ఒక వేళ లాంగ్ రేంజ్ ఆయుధాలను అమెరికా ప్రయోగించిందంటే తమతో యుద్ధానికి ఆహ్వానం పలికినట్టుగానే తాము భావించాల్సి వస్తుందని హెచ్చరించారు. తమ మిత్ర దేశాల అభిప్రాయాన్ని తీసుకుని తాము కూడా యుద్ధానికి సన్నద్ధం అయ్యేందుకు సిద్ధం అని గట్టి వార్నింగ్ ఇచ్చారు పుతిన్. అమెరికా రెచ్చగొట్టే ధోరణిలో ఉక్రెయిన్ కు లాంగ్ రేంజ్ మిస్సైళ్లను సప్లై చేస్తే దాని ఫలితాలు చాలా తీవ్రంగా ఉంటాయని తాము భావించాల్సి వస్తుందని పుతిన్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అమెరికా ఈ విషయంలో ఆచితూచి అడుగులు వేయాలని పుతిన్ కోరుతున్నారు. ఒక వేళ దుడుకుగా వ్యవహరిస్తే అమెరికా ఖండంతో యుద్ధం చేసేందుకు ఐరోపా దేశాలు రెడీగానే ఉన్నాయని అన్నారు. మరో ప్రపంచ యుద్ధానికి అమెరికా అత్యుత్సాహంతో ఉన్నట్లు కనిపిస్తోందని వ్యాఖ్యలు చేశారు. భారత ప్రధాని మోదీ కూడా రష్యా, ఉక్రెయిన్ ల మధ్య అవసరం అయితే తాను సంధి కుదురుస్తానని..ఆ రెండు దేశాల మధ్య శాంతి నెలకునేలా మధ్యవర్తిత్వం వహిస్తానని బాహాటంగానే చెప్పడం గమనార్హం.

# విజిలెన్స్ అధికారులకు జీతాలివ్వొద్దు: ఆమ్రపాలి

హైదరాబాద్: జీహెచ్ఎంసీలో జీతం తీసుకుంటూ.. హైడ్రా (హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ)లో పనిచేస్తోన్న అధికారులపై బల్దియా కమిషనర్ ఆమ్రపాలి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.రోజువారీ కార్యక్రమాలు, విచారణలు, నివేదికల రూపకల్పనలో విజిలెన్స్ అధికారుల అవసరం ఉందని, వారు ఆ బాధ్యతలు నిర్వర్తించడం లేదని గురువారం స్థాయీ సంఘం సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేయడంతో.. కమిషనర్ ఆమ్రపాలి తీవ్రంగా స్పందించారు. జీహెచ్ఎంసీలోని పూర్వ విజిలెన్స్ విభాగం ఇటీవల ప్రభుత్వ ఉత్తర్వులతో యథాతథంగా అమల్లోకి వచ్చినా సంబంధిత అధికారులు మాత్రం హైడ్రాను వీడటం లేదు. హైడ్రా కమిషనర్కు జవాబుదారీగా ఉంటూ.. జీహెచ్ఎంసీ కమిషనర్ ఆదేశాలను బేఖాతరు చేస్తున్నారు. దాంతో తమ పరిధిలో పని



చేయని అధికారులకు ఇకపై జీతాలు ఇవ్వొద్దు" అని కమిషనర్ పరిపాలన విభాగాన్ని ఆదేశించారు.

# పవన్ సంచలన నిర్ణయం.. వైసిపి దుష్ప్రచారానికి చెక్



అమరావతి : ఏపీ ప్రభుత్వంలో పవన్ పాత్ర కీలకం. కీలకమైన నాలుగు శాఖలకు ఆయన మంత్రిగా ఉన్నారు. ఆపై డిప్యూటీ సీఎం హోదా ఉంది. కూటమి ప్రభుత్వం ఉండడంతో పవన్ కు సరైన ప్రాధాన్యత దక్కుతోంది.ప్రోటోకాల్ ప్రకారం సీఎం చంద్రబాబు పవన్ విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఆయన అభివృద్ధికి తగ్గట్టు పల్లె పాలనకు సంబంధించి పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, అటవీ శాఖ, పర్యావరణ శాఖలను కేటాయించారు. ఆయన కోసం విజయవాడలో ప్రత్యేక క్యాంపు కార్యాలయాన్ని సైతం ఏర్పాటు చేశారు. అయితే పవన్ ఆది నుంచి ఆర్భాటాలకు దూరంగా ఉన్నారు. మంత్రిగా జీతభత్యాలు తీసుకోవడం లేదు. తనకు ఫర్నిచర్ సైతం ఏర్పాటు చేయవద్దని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అయితే ప్రోటోకాల్ ప్రకారం ఆయనకు క్యాంప్ ఆఫీస్ ఏర్పాటుతో పాటు అన్ని వసతులను సమకూర్చారు. కానీ వైసీపీ దీనిపై దుష్ప్రచారం చేస్తోంది. కేవలం పవన్ క్యాంపు కార్యాలయం కోసమే 82 లక్షలు ఖర్చు పెట్టారని సోషల్ మీడియా వేదికగా పెద్ద ప్రచారం జరుగుతోంది. దీనికి చెక్ చెప్పే విధంగా పవన్ నిర్ణయం తీసుకోవడం విశేషం.

**ఏడాదిగా సినిమాలకు దూరం**

దాదాపు ఏడాది కాలంగా సినిమాలకు దూరంగా ఉన్నారు పవన్. పూర్తిస్థాయిలో రాజకీయాలపై దృష్టి పెట్టారు. జనవరి నుంచి సినిమా షూటింగ్ లకు దూరంగా ఉన్నారు.ఎన్నికల వ్యూహాలు, ఎన్నికల ప్రచారం, కూటమి తరుపున సమన్వయం చేసుకోవడం వంటి వాటితో బిజీగా మారారు. పవన్ కృషి మేరకు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. పవన్ డిప్యూటీ సీఎం అయ్యారు. విపక్షాలకు అవకాశం ఇవ్వకుండా వ్యవహరిస్తున్నారు. ఇంకా సినిమా షూటింగ్లను సైతం ప్రారంభించలేదు. అయితే పవన్ విషయంలో ఏ చిన్న పార్టీ తప్పిదం జరిగిన భూతద్దంలో పెట్టి బయటకు తీస్తోంది వైసిపి.

**దుబారా ఖర్చు తగ్గింపు**

ప్రభుత్వ నిధులు దుర్వినియోగం విషయంలో పవన్ చాలా అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు.తనవరకు దుబారా ఖర్చు తగ్గించే ప్రయత్నం చేశారు.అందులో భాగంగా క్యాంపు కార్యాలయం ఏర్పాటు విషయంలో సైతం జాగ్రత్తలు తీసుకున్నారు.తాను సొంతంగానే ఫర్నిచర్ ఏర్పాటు చేస్తానని.. ప్రభుత్వం తరుపున వద్దని కూడా వారించారు.మంత్రిగా అదనపు సౌకర్యాలు,వసతులకు కూడా దూరంగా ఉన్నారు.జీతభత్యాలను కూడా తిరస్కరించారు.అయినా సరే పవన్ పై దుష్ప్రచారం ఆగడం లేదు.ముఖ్యంగా క్యాంప్ ఆఫీస్ నిర్వహణ విషయంలో ప్రభుత్వం భారీగా ఖర్చు పెడుతుందని వైసిపి ఆరోపించడం ప్రారంభించింది. సోషల్ మీడియా వేదికగా ప్రచారం చేస్తోంది.

**మంగళగిరి నివాసమే క్యాంప్ ఆఫీస్**

అయితే వైసిపి చేస్తున్న దుష్ప్రచారం పవన్ వరకు రావడంతో ఆయన స్పందించారు.కీలక నిర్ణయం తీసుకున్నారు. విజయవాడ క్యాంప్ ఆఫీసును ఖాళీ చేస్తున్నట్లు ప్రకటించారు. ఇకనుంచి మంగళగిరిలోని తన నివాసాన్ని క్యాంప్ ఆఫీసుగా మార్చనున్నట్లు పవన్ వెల్లడించారు. తనవరకు పారదర్శకంగా ఉండాలని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. మొత్తానికైతే పవన్ సింప్లిసిటీ మరోసారి హాట్ టాపిక్ గా మారింది.

# నెల్లూరు కార్పొరేషన్ పీఠంపై అనిల్ కుమార్ యాదవ్ బాబాయ్.. కోటంరెడ్డి భారీ స్కెచ్



అమరావతి : వైసిపి ఆవిర్భావం నుంచి నెల్లూరు జిల్లా ఆ పార్టీకి అండగా నిలిచింది. 2014 ఎన్నికల్లో దాదాపు స్వీప్ చేసినంత పని చేసింది. 2019 ఎన్నికల్లో వైట్ వాష్ చేసింది. అన్ని స్థానాలను వైసిపి కైవసం చేసుకుంది. ఎన్నికల్లో మాత్రం ఆ పరిస్థితి లేదు. పదికి పది స్థానాలను టిడిపి కైవసం చేసుకుంది. వైసీపీకి షాక్ ఇచ్చింది. ముఖ్యంగా ఎన్నికలకు ముందు వైసీపీ కీలక నేతలంతా టిడిపి బాట పట్టారు. టిడిపి నేతలు సమన్వయంతో పని చేశారు. అన్ని నియోజకవర్గాలపై దృష్టి పెట్టారు. అనుకున్నట్టే గెలుపొందారు. అయితే ఇప్పుడు నెల్లూరు కార్పొరేషన్ పై టిడిపి జెండా ఎగురవేయాలని తెలుగుదేశం పార్టీ నేతలు కృత నిశ్చయంతో ఉన్నారు. ముఖ్యంగా నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పట్టుదలతో ఉన్నారు. డిప్యూటీ మేయర్ రూపేష్ కుమార్ యాదవ్ ను చైర్మన్ గా ఎన్నుకునేందుకు పావులు కదుపుతున్నారు. రూపేష్ కుమార్ స్వయానా అనిల్ కుమార్ యాదవ్ బాబాయ్.

**టిడిపిలోకి 29 మంది కార్పొరేటర్లు**

నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో వైసిపి ఏకపక్షంగా విజయం సాధించింది. 56 కార్పొరేటర్ స్థానాలను గెలిచింది. అయితే ఎన్నికలకు ముందు జరిగిన పరిణామాలతో చాలామంది కార్పొరేటర్లు టిడిపిలో చేరారు. మరికొందరు ఎన్నికల అనంతరం చేరిపోయారు. ప్రస్తుతం 29 మంది కార్పొరేటర్లు టిడిపిలో ఉన్నట్లు తెలుస్తోంది. మరికొందరిని పార్టీలోకి తీసుకొని నెల్లూరు కార్పొరేషన్ పీఠాన్ని కైవసం చేసుకోవాలన్నది కోటంరెడ్డి ప్లాన్.

**టిడిపిలోకి వచ్చినట్టే వచ్చి**

నెల్లూరు కార్పొరేషన్ చైర్ పర్సన్ గా ప్రస్తుతం స్రవంతి కొనసాగుతున్నారు. ఆమె కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ప్రధాన అనుచరురాలు. వైసీపీని వీడి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి బయటకు వచ్చినప్పుడు ఆయనకు మద్దతు తెలిపారు. ఆయన అంటే నడుస్తామని స్పష్టం చేశారు. అయితే ఎన్నికలకు ముందు ఆదాల ప్రభాకర్ రెడ్డి పిలుపుమేరకు ఆమె వైసీపీ గూటికి చేరారు. ఆమె భర్త జయవర్ధన్ ఎన్నికల సమయంలో కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పై తీవ్ర విమర్శలు చేశారు. ఎన్నికల అనంతరం మేయర్ స్రవంతి తో పాటు ఆమె భర్త టిడిపిలో చేరేందుకు సిద్ధపడ్డారు. కానీ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అడ్డుకున్నారు.

**తెరపైకి పాత కేసులు**

మేయర్ స్రవంతి తనకు తాను పదవికి రాజీనామా చేసే విధంగా కోటంరెడ్డి ప్లాన్ చేస్తున్నారు. ఆమె భర్త పై ఫోర్జరీ కేసులు ఉన్నాయి. ఇప్పుడు అదే జిల్లాకు చెందిన నారాయణ మున్సిపల్ మంత్రిగా ఉన్నారు. స్రవంతి భర్త పై పాత కేసులను తెరపైకి తెచ్చి తన రూట్లోకి తెచ్చుకోవాలని కోటంరెడ్డి భావిస్తున్నారు. అలా స్రవంతితో రాజీనామా చేయించి.. రూపేష్ కుమార్ యాదవ్ ను మేయర్ గా ఎన్నుకోవాలన్నది ప్లాన్. ప్రస్తుత చైర్పర్సన్ స్రవంతి రాజీనామా, లేకుంటే సెలవులపై పంపించేందుకు చర్చలు పూర్తయినట్లు సమాచారం. నెల్లూరు జిల్లాపై వైసిపి పట్టు వదులుకున్నట్లే.

# గుండ్లవల్లేరు ఘటనలో బిగ్ ట్విస్ట్..!

## హిడెన్ కెమెరాలపై మహిళా కమిషన్ చైర్పర్సన్ సంచలన వ్యాఖ్యలు..



అమరావతి : కృష్ణా జిల్లాలోని గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాలలో హిడెన్ కెమెరాల వ్యవహారంపై పెద్ద రచ్చే జరిగింది. అయితే.. అలాంటి ఏమీ లేదని తేల్చారు పోలీసులు.. కానీ, ఈ ఘటనపై ఏపీ మహిళా కమిషన్ చైర్పర్సన్ చేసిన వ్యాఖ్యలు సంచలనంగా మారాయి.. గుండ్లవల్లేరు ఘటనలో నూటికి నూరు శాతం హిడెన్ కెమెరాలు అంశం దాగి ఉందని మహిళా కమిషన్ చైర్పర్సన్ గజ్జల వెంకటలక్ష్మి సంచలన వ్యాఖ్యలు చేశారు.. కడప నగరంలోని రోడ్లు భవనాల శాఖ అతిథి గృహంలో విలేకరులతో మాట్లాడిన ఆమె.. రెండు షవర్లను చీకట్లో పోలీసులు ఎత్తుకెళ్లడంపై తమకు అనుమానాలు ఉన్నాయన్నారు.. నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ బెదిరించడం.. తెల్లారేసరికి పరిస్థితులు మారుతాయి అనడం.. అనుమానాలకు తావిస్తున్నాయని ఆమె పేర్కొన్నారు.అయితే గుండ్ల వల్లేరు ఘటనలో ఎటువంటి హిడెన్ కెమెరాలు లేవని పోలీసులు అంటుంటే మహిళా కమిషన్ చైర్పర్సన్ మాత్రం నూటికి నూరు శాతం హిడెన్ కెమెరాలు అంశం దాగి ఉంది అనడం సంచలనంగా మారింది. కాగా, ఈ వ్యవహారాన్ని సీరియస్గా తీసుకున్న పోలీసులు.. తొలిసారి సీఈఆర్టీ సేవలను ఉపయోగించారు.. పోలీసు బృందాల దర్యాప్తు అప్డేట్స్ పై ఏలూరు రేంజ్ ఐజీ అశోక్ కుమార్ మీడియా సమావేశం నిర్వహించారు.. కళాశాలలో పోలీసులు నేరుగా చేసిన దర్యాప్తులో ఎటువంటి స్పై కెమెరాలు గుర్తించలేదని ఆయన స్పష్టం చేశారు.. క్రిమినల్ కేసుల్లో ఏపీలో తొలిసారిగా ఢిల్లీకి చెందిన కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్ సేవలు వినియోగించాం. విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాల అనుమానాలు నివృత్తి చేశాం.. కళాశాల వ్యవహారంపై ముగ్గురు ఐజీలు దర్యాప్తు చేశారు.. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు నిష్పక్షపాతంగా పోలీసుల విచారణ జరిగిందన్నారు.. హాస్టల్ వాష్ రూమ్ల్లో కెమెరాలు ఏర్పాటు చేశారంటూ ఆరోపణలు వచ్చిన వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేశాం. విద్యార్థులు, స్త్రీ శిశు సంక్షేమ, పోలీసు బృందాల సమక్షంలో ఆరోపణలు వచ్చిన వెంటనే హాస్టల్ వాష్ రూమ్ల్లో తనిఖీలు చేశాం అన్నారు ఐజీ అశోక్ కుమార్.. వాష్ రూమ్లు, షవర్లలో ఎటువంటి కెమెరాలు గుర్తించలేదని స్పష్టం చేశారు. విద్యార్థులు, హాస్టల్ సిబ్బంది, ఉద్యోగులు అందరినీ నేరుగా విచారించాం.. విచారణలో కెమెరాలు కానీ, ఆరోపిస్తున్న వీడియోలు కానీ ప్రత్యక్షంగా చూసినట్లు ఏ ఒక్కరు చెప్పలేదన్నారు.. కెమెరాల ఏర్పాటు, వీడియోలు అంశం ఎవరో చెబితేనే తమకు తెలిసిందని విచారణలో అందరూ చెప్పారని వెల్లడించారని స్పష్టం చేశారు ఐజీ అశోక్ కుమార్.. కానీ, ఏపీ మహిళ కమిషన్ చైర్పర్సన్ తాజాగా చేసిన వ్యాఖ్యలతో.. ఈ కేసులో బిగ్ ట్విస్ట్ వచ్చి చేరినట్టు అయ్యింది.

# మొన్న కొమురవెల్లిలో.. నిన్న కొండగట్టులో..

## తెలంగాణలో మహిళ అఘోరి హల్ చల్

హైదరాబాద్ : అఘోరా.. లేదా నాగసాదు.. అనగానే ఒళ్లంతా విబూది పూసుకుని, జడలు కట్టిన జుట్టు.. మెడలో రుద్రాక్షలు.. చేతిలో కమండలం.. ఒంటిపై నూలుపోగు కూడా లేకుండా కనిపిస్తారు.వీరు ఎక్కువగా కాశీ, హరిద్వార్ క్షేత్రాల్లో ఎక్కువగా ఉంటారు. జన సంచారం ఉన్న ప్రాంతాల్లో కనిపించరు. నిత్యం శివధ్యానంలోనే గడుపుతారు. కుంభ మేళాలు, శివరాత్రి వేళల్లో ప్రత్యేకమైన శైవ క్షేత్రాల్లో దర్శనమిస్తారు. అఘోరాలు శ్మశానాల్లో పూజలు చేస్తారని, నరమాంసం భక్షిస్తారన్న ప్రచారం కూడా ఉంది. మంత్ర, తంత్ర, యంత్ర విద్యలు తెలిసినవారిగా భావిస్తారు. అందుకే వారిని చూడగానే చాటా మంది భయంతో, భక్తితో ప్రణమిల్లుతారు. తమకు తెలియకుండానే.. అందరిలో భక్తిభావం పెరుగుతుంది. అయితే తెలంగాణలో.. ముఖ్యంగా ఉత్తర తెలంగాణలో కొన్ని రోజులుగా మహిళా అఘోరి హల్చల్ చేస్తున్నారు. ఇటీవలే ప్రముఖ శైవక్షేత్రం కొమురవెల్లిలో మొదట కనిపించారు. భక్తులు ఒక్కసారిగా షాక్ అయ్యారు. కారులో వచ్చిన మహిళా నాగసాధు.. కొమురవెల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అక్కడి నుంచి వెళ్లిపోయారు. తాజాగా అదే నాగసాధువు.. జగిత్యాల జిల్లా కొండగట్టు అంజన్న సన్నిధిలో కనిపించారు. నాగ సాధువు సందర్శించిన రోజుకూ ఓ ప్రత్యేకత ఉండడం ఇప్పుడు చర్చనీయాంశమైంది.

**కారుపై ఎర్రటి అక్షరాలతో..**

డేంజర్.. అఘోరీ.. నాగసాధు అని ఎర్రటి అక్షరాలతో రాసిన ఓ కారు సెప్టెంబర్ 11న జగిత్యాల జిల్లా కొండగట్టు అంజన్న క్షేత్రానికి దూసుకు వచ్చింది. దానిని చూడగానే భక్తులు లోపల ఎవరు ఉన్నారన్న ఆసక్తి నెలకొంది. వెంటనే కారులో నుంచి మహిళా అఘోరి దిగారు. దీంతో వెంటనే అక్కడున్నవారు హడలిపోయారు. చేతులు జోడించి నమస్కరించారు. తర్వాత అఘోరీ ఎవరితో మాట్లాడకుండా నేరుగా ఆలయంలోకి వెళ్లారు. స్వామివారిని దర్శించుకున్నారు. పూజలు చేశారు. సాధారణంగా శైవ క్షేత్రాలకు మాత్రమే వెళ్లే నాగసాధువు.. కొండగట్టుకు రావడం.. పూజలు చేయడంపై స్థానికులు ఆందోళన చెందారు.



**లోక కల్యాణం కోసమే..**

తర్వాత ఆలయం బయటకు వచ్చిన అఘోరి.. మాట్లాడుతూ లోక కల్యాణార్థం తాను ఆలయాల సందర్శన చేస్తున్నట్లు తెలిపారు. హరిద్వారార్ నుంచి యాత్ర ప్రారంభించానని పేర్కొన్నారు. తెలంగాణలోని అన్ని ఆలయాలను సందర్శిస్తానని వెల్లడించారు. అనంతరం అఘోరి వెంట వచ్చిన వారు.. శ్మశానం వద్ద పూజలు చేసిన ఓ వీడియోను మీడియాకు ఇచ్చారు. అందులో నాగసాధువు శ్మశానంలో అప్పుడే అంటించిన చితి చుట్టూ అఘోరీ ప్రదక్షిణ చేయడం కనిపించింది. చితికి ఇరువైపులా పూజలు చేశారు. చితి కింది నుంచి బూడిద తీసి ఒంటికి రాసుకున్నారు. ఆకాశంలోకి మట్టి, బూడిద విసురుతూ పూజలు చేశారు.

**ఆరోజు రావడంతో ఆందోళన..**

ఇదిలా ఉంటే.. నాగసాధవు కొండగట్టులో ఐదేళ్ల క్రితం ఘోర ప్రమాదం జరిగిన తేదీనే.. అదే క్షేత్రానికి రావడం ఇప్పుడు స్థానికులను ఆందోళనకు గురిచేస్తోంది. చర్చనీయాంశమైంది. 2019, సెప్టెంబర్ 11న కొండగట్టులో ఆర్టీసీ బస్సు బోల్తాపడింది. ఈ ఘటనలో 65 మంది దుర్మరణం చెందారు. 2024, సెప్టెంబర్ 11న నాగసాధువు కొండగట్టుకు రావడం వెనుక ప్రత్యేకమైన కారణం ఏదైనా ఉందా అన్న కోణంలో భక్తులు చర్చించుకుంటున్నారు.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# ప్రజలకు ఎంఎంటీఎస్ గుడ్ న్యూస్.. 17, 18 తేదీల్లో రాత్రి కూడ ప్రత్యేక రైళ్లు

హైదరాబాద్ : ఎంఎంటీఎస్ రైళ్లు ఉదయం నుంచి రాత్రి వరకు మాత్రమే తిరుగుతున్న సంగతి తెలిసిందే. కానీ, తాజాగా రాత్రి నుంచి తెల్లవారుజాము వరకు కూడా సర్వ్ చేసేందుకు సిద్ధమైంది.అయితే ఈ సేవలు రెండు రోజులకు మాత్రమే అందించనున్నారు. ఎందుకంటే.. ఇప్పుడు హైదరాబాద్ నగరంలో గణేష్ ఉత్సవాలు జరుగుతున్న సంగతి తెలిసిందే. అలాగే ఓ వైపు నిమజ్జన కార్యక్రమాలు కూడా జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో సెప్టెంబర్ 17, 18 తేదీల్లో భారీగా నిమజ్జన కార్యక్రమాలు నిర్వహించబోతున్నారు. కాబట్టి ఆ రెండు రోజులు కూడా రాత్రి సర్వీసులు నడపనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే ప్రకటించింది. ముఖ్యంగా నిమజ్జనకు నగర వాసులే కాదు.. పొరుగు జిల్లాల నుంచి కూడా పెద్దఎత్తున జనం రానున్నారు.ఖైరతాబాద్‌లో వినాయకుని నిమజ్జనాన్ని చూసేందుకు ప్రజలు విశేషంగా ఆసక్తి కనబరుస్తున్నారు. అయితే ఈ నిమజ్జనానికి నగరంలోకి ప్రైవేట్ వాహనాలు, ప్రత్యేక వాహనాలకు అనుమతి లేదు. ఎందుకంటే ఆ రోజు నగరంలో భారీ ఊరేగింపుల నేపథ్యంలో ట్రాఫిక్ ఆంక్షలు అమలులో ఉంటాయి. వీటిని పరిగణనలోకి తీసుకున్న దక్షిణ మధ్య రైల్వే శాఖ ఈ కీలక నిర్ణయం తీసుకుంది. నిమజ్జనోత్సవాల సందర్భంగా ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా రాత్రి వేళల్లో కూడా ఈ ఎంఎంటీఎస్ ప్రత్యేక సర్వీసులను నడుపుతామని అధికారులు ప్రకటించారు.సెప్టెంబర్ 17, 18 తేదీల్లో ఈ ప్రత్యేక రైళ్లు నడుస్తాయని.. తెల్లవారుజామున 4 గంటల వరకు ఈ ప్రత్యేక రైళ్లు నడుస్తాయని తెలిపారు.

**ప్రత్యేక రైళ్ల వివరాలు:**

17వ తేదీ మధ్యాహ్నం 23:10 గంటలకు హైదరాబాద్ నుంచి లింగంపల్లికి

17వ తేదీ మధ్యాహ్నం 23:50 గంటలకు సికింద్రాబాద్ నుంచి హైదరాబాద్

18వ తేదీ ఉదయం 00:10 గంటలకు లింగంపల్లి నుంచి ఫలక్‌నుమా

హైదరాబాద్ నుంచి లింగంపల్లికి 18వ తేదీ ఉదయం 00:30 గంటలకు

18వ తేదీ మధ్యాహ్నం 01:50 గంటలకు లింగంపల్లి నుంచి హైదరాబాద్

18వ తేదీ మధ్యాహ్నం 02:20 గంటలకు ఫలక్‌నుమా నుండి సికింద్రాబాద్‌కు.

18వ తేదీ మధ్యాహ్నం 03:30 గంటలకు హైదరాబాద్ నుంచి సికింద్రాబాద్

18వ తేదీ సాయంత్రం 04:00 గంటలకు సికింద్రాబాద్ నుండి హైదరాబాద్

# సీఎం చంద్రబాబు ప్రభుత్వం శుభవార్త.. చిన్న పరిశ్రమలకు హామీ లేకుండా రుణాలు



అమరావతి : ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న క్రెడిట్ గ్యారంటీ ఫండ్ పథకం కింద అందే లబ్ధిని చిన్న పరిశ్రమలకు అందించడానికి రాష్ట్ర సర్కార్ తరఫున రూ.100 కోట్లు కేటాయిస్తామని చంద్రబాబు ప్రకటన చేశారు.కేంద్ర ప్రభుత్వం నుంచి ఈ నిధికి రూ.900 కోట్లు వస్తాయన్నారు. ఎంఎస్ఎంఈలకు కొల్లేటర్ సెక్యూరిటీ లేకుండా రుణాలు, ఆర్థిక ఇబ్బందులతో ఉన్న పరిశ్రమలకు చేయూత ఇవ్వడానికి ఈ నిధి ఉపయోగపడుతుందని వివరించారు.రైతులకు మేలు చేసే విధంగా గ్రామాల్లో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల స్థాపనను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. రాష్ట్రంలోని ఉద్యాన, ఆక్వా పంటలను సద్వినియోగం చేసుకోవడం ద్వారా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేయవచ్చని గురువారం ఇక్కడ ఎంఎస్ఎంఈ, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖలపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన అన్నారు. భూమి ఉన్న రైతుల భాగస్వామ్యంతో సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల కోసం పార్కుల ఏర్పాటు విధానాన్ని అమలు చేయాలని నాయుడు సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు (ఎంఎస్ఎంఈ) ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నందున వాటికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంఎస్ఎంఈలను ప్రోత్సహిస్తే మంచి ఫలితాలు వస్తాయని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. ఎప్పటి నుంచో పెండింగ్‌లో ఉన్న ఎంఎస్ఎంఈ పార్కులను త్వరలోనే పూర్తి చేసి, వాటికి అవసరమైన సౌకర్యాలు కల్పిస్తామని, ఆయా ప్రాంతాల్లోని ఎంఎస్ఎంఈ పార్కుల్లో రైతులకు భాగస్వామ్యం కల్పించాలని కోరుతున్నానన్నారు. అమరావతి ఏర్పాటు తరహాలో భూములు ఉన్న రైతులు తమ సొంత ప్రయోజనాల కోసం తమ భూముల్లో ఇటువంటి పార్కులను ఏర్పాటు చేసుకోవచ్చు.పుణెలో కూడా ఇలాంటి వ్యవస్థ ఉందని అధికారులు ముఖ్యమంత్రికి తెలియజేయగా, ఈ విధానాన్ని అధ్యయనం చేసి ఏపీలో మరింత మెరుగైన రీతిలో అమలు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. పరిశ్రమల స్థాపనకు అనుమతులు సులువుగా ఇవ్వాలని అధికారులకు సూచించారు. "నిర్దిష్ట సమయానికి మించి ఆలస్యమైతే స్వయంచాలకంగా అనుమతి మంజూరు చేయబడే విధానాన్ని రూపొందించండి" అని ఆయన చెప్పారు. ఎంఎస్ఎంఈలతో డ్వాక్రా గ్రూపులను అనుసంధానం చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు మరియు చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న పరిశ్రమలకు ప్రోత్సాహకాలను విడుదల చేయాల్సిన అవసరం ఉందని భావించారు. ఎలక్ట్రిక్ వాహనాలకు సైతం సర్వీస్ సౌకర్యం కల్పించేలా ఆటో నగర్‌లను ఆధునీకరించాలని అన్నారు.

# ఏపీ ప్రభుత్వ సీబీఎస్ఈ పాఠశాలల్లో ఈ ఏడాది బోర్డు పరీక్షలే.. మంత్రి లోకేష్ కీలక నిర్ణయం

అమరావతి : కనీస అవగాహన లేకుండా ఏపీలో ఒకేసారి వెయ్యి స్కూళ్ల లో సిబిఎస్ఈ పరీక్షా విధానం ప్రవేశపెట్టడంతో విద్యార్థులు ఇప్పుడు నష్టపోయే పరిస్థితులు ఏర్పడ్డాయని రాష్ట్ర ప్రభుత్వ సమీక్షలో గుర్తించారు.సీబీఎస్ఈ బోధన దశల వారీగా ప్రవేశపెట్టడంతో ఈ ఏడాది వెయ్యి స్కూళ్లలో విద్యార్థులు సీబీఎస్ఈ పరీక్షలకు హాజరు కావాల్సి ఉంది.సిబిఎస్ఈ పరీక్షా విధానంలో బోధించే టీచర్లు లేకుండానే వైసిపి ప్రభుత్వ హడావిడి నిర్ణయాలు తీసుకుందని టీడీపీ ప్రభుత్వం భావిస్తోంది. విద్యార్థుల ఇంటర్నల్ అసెస్మెంట్ లో విస్తుపోయే నిజాలు వెలుగు చూశాయని, సిబిఎస్ఈ పరీక్షా విధానంలో నిర్వహించిన ఇంటర్నల్ అసెస్మెంట్లో 90 శాతం విద్యార్థులు ఫెయిల్ అయ్యారని ప్రభుత్వం ప్రకటించింది.విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర వ్యాప్తంగా 1000 స్కూళ్లలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులు స్టేట్ బోర్డు విధానంలో పరీక్షలు రాసేందుకు వెసులుబాటు కల్పించారు. 2025-26 విద్యాసంవత్సరం 6వ తరగతి నుండే పరీక్షా విధానంలో మార్పులు తీసుకొచ్చి విద్యార్థుల సామర్థ్యం పెంచే విధంగా చర్యలు చేపట్టాలని నిర్ణయించారు.

**బోధనలో వ్యత్యాసాలు**

వైసిపి ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలతో ఒక్కసారిగా వెయ్యి స్కూళ్లను సిబిఎస్ఈ పరీక్షా విధానానికి మార్చిందని, రాష్ట్ర పరీక్షలకి, సిబిఎస్ఈ పరీక్షా విధానానికి వ్యత్యాసం ఉంటుందని ఉపాధ్యాయులు సిబిఎస్ఈ పరీక్షా విధానంలో భోధన చేసేందుకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాల్సి ఉంటుందని మంత్రి లోకేష్ అభిప్రాయపడ్డారు.విద్యార్థులను కూడా ఫౌండేషన్ స్థాయి నుండే సిబిఎస్ఈ పరీక్షా విధానానికి సన్నద్ధం చెయ్యాల్సి ఉన్నా అటువంటి చర్యలు ఏమీ చేపట్టకుండానే నాటి సీఎం జగన్ మోహన్ రెడ్డి వెయ్యి స్కూళ్లను సిబిఎస్ఈ పరీక్షా విధానం లోకి మార్చాలని నిర్ణయం తీసుకొని హడావిడిగా అమలు చేశారని టీడీపీ ప్రభుత్వం ఆరోపిస్తోంది.ఈ ఏడాది ఈ వెయ్యి స్కూల్స్ లో చదువుతున్న 10వ తరగతి విద్యార్థులు సిబిఎస్ఈ విధానంలో పరీక్షలు రాయాల్సి ఉండగా, కూటమి ప్రభుత్వం ఏర్పడటం, విద్యా శాఖ మంత్రిగా నారా లోకేష్ బాధ్యతలు తీసుకున్న తరువాత సిబిఎస్ఈ సమస్యను అధికారులు ఆయన దృష్టికి తీసుకొచ్చారు. సిబిఎస్ఈ పరీక్షా విధానం అమలు పై ఉన్నత అధికారులతో అనేక సమీక్షలు నిర్వహించిన తరువాత మంత్రి ఈ ఏడాది పదో తరగతి పరీక్షలు రాయబోయే విద్యార్థులకు ఇంటర్నల్ అసెస్మెంట్ చెయ్యాలని అధికారులను ఆదేశించారు.

**80వేల ట్యాబ్‌లతో విద్యార్థులకు సామర్థ్య పరీక్షలు..**

సుమారుగా 80 వేల ట్యాబ్ లతో దేశంలో మొదటి సారి ఇంటర్నల్ అసెస్మెంట్‌ను విద్యా శాఖ నిర్వహించింది. ఈ పరీక్షల ఫలితాలతో విస్తుగొలిపే నిజాలు బయటపడ్డాయి. 90 శాతం విద్యార్థులు ఇంటర్నల్ అసెస్మెంట్ లో ఫెయిల్ అయ్యారు. 326 స్కూళ్ల లో ఒక్క విద్యార్థి కూడా పాస్ కాలేదు. 1- 25 శాతం పాస్ పర్సంటేజ్ ఉన్న స్కూల్స్ 556, 26- 50 శాతం పాస్ పర్సంటేజ్ ఉన్న స్కూల్స్ 66, 51-75 శాతం పాస్ పర్సంటేజ్ ఉన్న స్కూల్స్



37, 76-99 శాతం పాస్ పర్సంటేజ్ ఉన్న స్కూల్స్ 14, 100 శాతం పాస్ పర్సంటేజ్ ఉన్న స్కూల్స్ ఒకే ఒక్కటి ఉంది.

**ఇంగ్లీష్‌లో, మ్యాథ్స్‌లో ఘోరం..**

77,478 మంది విద్యార్థులు ఇంగ్లీష్ పరీక్ష రాయగా 59,518 మంది టెస్ట్ లో ఫెయిల్ అయ్యారు. మ్యాథ్స్ పరీక్ష 77,478 మంది రాయగా 56,213 మంది టెస్ట్ లో ఫెయిల్ అయ్యారు. సైన్స్ 77,478 రాయగా 49,410 మంది పరీక్షలో ఫెయిల్ అయ్యారు. సోషల్ స్టడీస్ లో 77,478 మంది పరీక్ష రాయగా 48,766 మంది ఫెయిల్ అయ్యారు. సిబిఎస్ఈ పరీక్షా విధానం బోధించే శిక్షణ ఉపాధ్యాయులకు ఇవ్వలేదు, విద్యార్థులు సిబిఎస్ఈ విధానంలో పరీక్షలు రాసి పాస్ అయ్యే పరిస్థితి లేదు.ఇంటర్నల్ అసెస్మెంట్ లో వచ్చిన ఫలితాలను విద్యశాఖ ఉన్నతాధికారులు మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లారు. అధికారులతో చర్చించిన తరువాత విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఆ 1000 స్కూళ్లలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులు స్టేట్ బోర్డు విధానంలో పరీక్షలు రాసేందుకు వెసులుబాటు కల్పించాలని మంత్రి లోకేష్ నిర్ణయం తీసుకున్నారు. 2025-26 విద్యాసంవత్సరం 6వ తరగతి నుండే పరీక్షా విధానంలో మార్పులు తీసుకొచ్చి విద్యార్థుల సామర్థ్యం పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశాలు జారీ చేశారు. సిబిఎస్ఈ పరీక్షా విధానంలో ఫెయిల్ అయితే విద్యార్థులపై ఆ ప్రభావం ఎక్కువ ఉంటుంది, మానసికంగా ఎన్నో సమస్యలు ఎదుర్కొంటారు. సమాజం వారిని ఫెయిల్యూర్స్ గా చూస్తుంది. అందుకే విద్య శాఖలో తీసుకునే ప్రతి నిర్ణయం ఆలోచించి తీసుకోవాలని లోకేష్ అధికారులతో అన్నారు. 2025-26 విద్యాసంవత్సరం 6వ తరగతి నుండి పరీక్షా విధానంలో తీసుకొచ్చే మార్పులకు అనుగుణంగా ఉపాధ్యాయులకు, విద్యార్థులకు సామర్థ్య పెంపునకు అవసరమైన చర్యలు తీసుకోవాలని మంత్రి లోకేష్ అధికారులను ఆదేశించారు. టోఫెల్ టీచ్ చేసే టీచర్లు లేకపోయినా టోఫెల్ తీసుకొచ్చాం అని చెప్పుకోవడం, ఉపాధ్యాయులకు ఎటువంటి శిక్షణ ఇవ్వకుండానే ఐబి సిలబస్ తీసుకొచ్చేస్తున్నాం అంటూ పబ్లిసిటీ ఇలా ఒక్కటేంటి విద్య వ్యవస్థను అస్తవ్యస్తం చేస్తూ వైసిపి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల కారణంగా 5 ఏళ్ల పాలనలో లక్షల్లో విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో తగ్గిపోయారని టీడీపీ ప్రభుత్వం ఆరోపిస్తోంది.

# బ్యాంకు నగదు డిపాజిట్, విత్‌డ్రాలపై ఐటీ శాఖ నిఘా.. ఆదాయపు పన్ను శాఖ రూల్స్ ఏంటి?




హైదరాబాద్ : ఆదాయపు పన్ను శాఖ పన్ను చెల్లించే వారికి ఎప్పటికప్పుడు నిఘా ఉంచుతుంది. ఎవరైనా పన్ను ఎగ్గొట్టినా, నిబంధనలు ఉల్లంఘించినా వారిపై చర్యలు చేపడుతుంది ఆదాయపు పన్ను శాఖ.అలాగే బ్యాంకు ఖాతాలను సైతం ఎప్పటికప్పుడు పరిశీలిస్తుంటుంది. ముఖ్యంగా నగదు డిపాజిట్లు, విత్ డ్రాలపై నిఘా ఉంచుతుంది. ఎవరి ఖాతాల్లో ఎంత డిపాజిట్ అవుతుంది? ఎంత విత్‌డ్రాలు చేస్తున్నారనే దానిపై దృష్టి పెడుతుంది. మనీలాండరింగ్, పన్ను ఎగవేత, ఇతర చట్టవిరుద్ధమైన ఆర్థిక కార్యకలాపాలను అరికట్టడం లక్ష్యంగా ఇలాంటి చర్యలు చేపడుతూనే ఉంటుంది. మరి బ్యాంకు ఖాతాలు, నగదు విత్‌డ్రా, డిపాజిట్లపై ఆదాయపు పన్ను శాఖ నిబంధనలు ఏంటో తెలుసుకుందాం.

**ఆ డిపాజిట్లపై 60 శాతం పన్ను**

ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 68 ప్రకారం, బ్యాంకు అకౌంట్లో నగదు డిపాజిట్ చేసే వ్యక్తులు తమ ఆదాయ మూలాన్ని వెల్లడించడానికి సిద్ధంగా ఉండాలని గుర్తించుకోండి. ఎంత డిపాజిట్ చేసినా ఒక వేళ ఆదాయపు పన్ను దాని వివరాలు అడిగితే అందించేందుకు సిద్ధంగా ఉండాలి. నగదు డిపాజిట్ మూలాన్ని అందించడంలో విఫలమైతే 25 శాతం సర్ ఛార్జ్, 4 శాతం సెస్ సహా 60శాతం పన్ను భరించాల్సి ఉంటుందని గుర్తించుకోండి. ఒక వేళ మీరు సరైన ఆధారాలు అందించకపోతే నోటీసు పంపుతుంది. ఆ తర్వాత మీరు ఇబ్బందులు పడాల్సి ఉంటుంది.

**సేవింగ్స్ అకౌంట్ డిపాజిట్లు:** బ్యాంకు సేవింగ్స్ ఖాతాలో ఒక ఆర్థిక సంవత్సరంలో రూ.10 లక్షలకు మించిన నగదు జమ చేసినట్లయితే మీరు తప్పకుండా ఆదాయపు పన్ను శాఖకు నివేదించాల్సి ఉంటుంది. కరెంట్ ఖాతాలో డిపాజిట్ లిమిట్ రూ.50 లక్షలు. ఈ పరిమితి దాటితే నిధుల మూలానికి సంబంధించి కచ్చితమైన సమాచారాన్ని ఐటీ శాఖకు అందించాలి. లేకుంటే ఆదాయపు పన్ను శాఖ నుంచి ఇబ్బందులు ఎదుర్కొవాల్సి ఉంటుంది.ఇక ఇన్‌కమ్ ట్యాక్స్ చట్టంలోని సెక్షన్ 194ఎన్ ప్రకారం పెద్ద మొత్తంలో నగదు విత్ డ్రాలపై పన్ను సమస్యలు ఉంటాయి. ఎవరైనా ఒక ఆర్థిక సంవత్సరంలో వారి బ్యాంక్ ఖాతా నుంచి రూ. కోటి కంటే ఎక్కువ విత్ డ్రా చేస్తే, దానికి సంబంధించి మూలంలో 2శాతం పన్ను(టీడీఎస్) పడుతుంది. అయితే గత 3 ఏళ్లుగా ఐటీఆర్ దాఖలు చేయని వ్యక్తులకు రూ. 20 లక్షల కంటే ఎక్కువ విత్ డ్రాలపై టీడీఎస్ వర్తిస్తుంది. రూ.కోటి కంటే ఎక్కువ విత్ డ్రాలపై టీసీఎస్ వద్ద 5శాతం పన్ను వర్తిస్తుంది.

# కౌశిక్ కామెంట్స్ ఎఫెక్ట్ : గ్రేటర్‌లో బీఆర్ఎస్ నిమజ్జనం!

హైదరాబాద్ : ప్రాంతీయ వాదాన్ని పతాక స్థాయికి తీసుకెళ్లి అనుకున్న లక్ష్యాన్ని సాధించిన బీఆర్ఎస్..అధికారంలోకి వచ్చాక ఆ వాదాన్ని పక్కనపెట్టేసింది. తెలంగాణలో ఉన్న వారంతా తెలంగాణ వాళ్లేనని సెటిలర్లను సైతం ఆకర్షించింది.అదే మొన్నటి ఎన్నికల్లో బీఆర్ఎస్ పరువు కాపాడింది. దాదాపు తెలంగాణ మొత్తం బీఆర్ఎస్ ను తిరస్కరించినా గ్రేటర్ లో సెటిలర్ల పుణ్యమా అని భారీ సీట్లు కైవసం చేసుకొని ఓ మాదిరి సీట్లు సాధించింది. కానీ, గ్రేటర్ ఎన్నికలకు ముందు ఆ పార్టీ భారీ మూల్యమే చెల్లించుకునే పరిస్థితి కొని తెచ్చుకుంది.ఎమ్మెల్యే అరికపూడి గాంధీ - కౌశిక్ రెడ్డి మధ్య జరిగిన పొలిటికల్ వార్ లోకి కౌశిక్ రెడ్డి ఆంధ్రా వాదాన్ని తీసుకురావడమే ఇందుకు కారణం. ఎక్కడ నుంచో అరికపూడి గాంధీ తెలంగాణకు బతకడానికి వచ్చి, తెలంగాణ వారి మీదనే దాడి చేస్తారా అని భారీ డైలాగులే పేల్చారు. ఇప్పుడు ఇవే వ్యాఖ్యలు చర్చనీయాంశం అవుతున్నాయి.అరికపూడి గాంధీ బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా పని చేశారు..అప్పుడు గుర్తుకురాని ప్రాంతీయ వాదం ఆయన బీఆర్ఎస్ కు దూరమయ్యే సరికి గుర్తుకు వచ్చిందా? అని ప్రశ్నలు సహజంగానే ఉత్పన్నం అవుతున్నాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పదేళ్లు అవుతోంది. హైదరాబాద్ లో ఆంధ్రులు మాత్రమే కాదు..వివిధ రాష్ట్రాలకు చెందిన ప్రజలూ ఉంటున్నారు. అయినా



ప్రత్యేకంగా కౌశిక్ రెడ్డి ఆంధ్రులను అవమానించేలా కామెంట్స్ చేయడంపై ఆగ్రహం వ్యక్తం అవుతోంది.అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పరువు కాపాడింది ఆంధ్రులేనని..కౌశిక్ రెడ్డి నోటి దూలతో వారూ బీఆర్ఎస్ కు దూరం అయ్యే పరిస్థితి తెచ్చారు అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. గ్రేటర్ ఎన్నికలకు ముందు కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు కాంగ్రెస్, బీజేపీలకు తిరుగులేని అస్త్రాలుగా మారనుండటంతోపాటు ,బీఆర్ఎస్ గ్రేటర్ లో తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని రాజకీయ పరిశీలకులు అంచనా వేస్తున్నారు.

# సీఎన్‌జీ కారు కొంటున్నారా.. అయితే ఈ విషయాలు తెలుసుకోవాల్సిందే!



అమరావతి : టీవల కాలంలో పెట్రోల్, డీజిల్ వాహనాలతో పాటుగా సీఎన్‌జీ వాహనాలకు ఉన్న డిమాండ్ కూడా పెరిగిపోయింది. అంతేకాకుండా పెట్రోల్ డీజిల్ వాహనాలకు పోటీగా సీఎన్‌జీ వాహనాలు మార్కెట్లోకి విడుదల అవుతున్నాయి.సీఎన్‌జీ అనేది పర్యావరణ అనుకూలమైన, తక్కువ ఖర్చుతో లభించే ఇంధనం కావడంతో వీటికి డిమాండ్ పెరుగుతోంది. ముఖ్యంగా కారు కొనుగోలుదారులు సీఎన్‌జీ వాహనాలను ఎక్కువగా ఇష్టపడుతున్నారు. సీఎన్‌జీ ఆధారిత కార్లు మెరుగైన మైలేజీని అందించడమే కాకుండా ఇంధన ఖర్చులను ఆదా చేయడంలో సహాయపడతాయి.ఈ హైబ్రిడ్ కార్లు పెట్రోల్, సీఎన్‌జీ రెండు ఇంధనాలతో నడుస్తాయి. పెట్రోల్ లేదా డీజిల్ వాహనాలతో పోలిస్తే ఇవి చాలా తక్కువ కాలుష్యాన్ని విడుదల చేస్తాయన్న విషయం తెలిసిందే. అయితే సీఎన్‌జీ కారు నిర్వహణ విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలని నిపుణులు చెబుతున్నారు. సీఎన్‌జీ సిలిండర్ లేదా ఇంధన లైన్ నుండి ఒక చిన్న లీక్ కూడా తీవ్రమైన ప్రమాదాలకు దారి తీస్తుంది. కాబట్టి సీఎన్‌జీ కార్లను నిర్వహించడం చాలా కీలకం. మరి సీఎన్‌జీ వాహనాలను వినియోగిస్తున్న వారు ఎలాంటి జాగ్రత్తలు పాటించాలి అన్న విషయానికి వస్తే.. మీ సీఎన్‌జీ కారును ఎల్లప్పుడూ నీడ ఉన్న ప్రదేశంలో లేదా గ్యారేజీలో పార్కింగ్ చేయడం చాలా మంచిది.ప్రత్యక్ష సూర్య కాంతికి ఎక్కువసేపు గురి కాకుండా ఉంచితే ప్రమాదాలను నివారించవచ్చు. ఎక్కువసేపు ఎండలో ఉండడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. ఎందుకంటే మండే వేడి సీఎన్‌జీ ట్యాంక్ జీవిత కాలాన్ని ప్రభావితం చేస్తుంది. అలాగే క్యాబిన్ ఉష్ణోగ్రతను కూడా పెంచుతుందని చెబుతున్నారు. అలాగే మీ కారు ఇంజిన్ లోని దహన ప్రక్రియకు స్పార్క్ ప్లగ్ లు చాలా ముఖ్యమైనవి. వాటిని క్రమం తప్పకుండా తనిఖీ చేయడంతో పాటు అవసరమైనప్పుడు వాటిని భర్తీ చేయాలని నిపుణులు సూచిస్తున్నారు. మీ వాహనం కోసం స్పార్క్ ప్లగ్ లను ఎంచుకున్నప్పుడు మీరు ఎల్లప్పుడూ అధిక నాణ్యత, సీఎన్‌జీ అనుకూలమైన, అమర్చిన సీఎన్‌జీ స్పార్క్ ప్లగ్ ని ఎంచుకోవాలి.అలాగే ప్రతి 10,000 కి.మీ లేదా ఆరు నెలలకు ఒకసారి దాన్ని మార్చుకోవాలి. థొరెటల్ బాడీ ఎయిర్ ఫిల్టర్ ను ఇన్‌టేక్ మానిఫోల్డ్ కి కలుపుతుంది. డర్టీ థొరెటల్ బాడీ ఇంజిన్ పనితీరును కూడా ప్రభావితం చేస్తుంది. దహన సమయంలో గాలిని మృదువుగా తీసుకోవాలంటే దాన్ని క్రమం తప్పకుండా శుభ్రం చేయాలి. అదేవిధంగా భద్రత కోసం అధీకృత సేవా సౌకర్యం ద్వారా సీఎన్‌జీ ట్యాంక్ ను క్రమం తప్పకుండా చెక్ చేయడం మంచిది. అలాగే నష్టాలు తుప్పులు పగుళ్లు ఏమైనా ఉన్నాయా అని ఎప్పటికప్పుడు చెక్ చేస్తూ ఉండాలి. మరి ముఖ్యంగా ట్యాంకు గడువు తేదీని ధ్రువీకరించుకోవాలి. పైన విషయాలను పాటించడం వల్ల ఎటువంటి ప్రమాదాలు జరగకుండా నివారించవచ్చు.

# వైసీపీ ప్రక్షాళన..! మాజీ మంత్రి రోజా వ్యతిరేకులపై వేటు..

అమరావతి : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రక్షాళన చేపట్టింది.. అధికారానికి దూరమైన తర్వాత.. వరుసగా అన్ని జిల్లాల్లో పార్టీపై ఫోకస్ పెడుతున్నారు వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి..అందులో భాగంగా.. గురువారం రోజు ఉమ్మడి చిత్తూరు జిల్లా నేతలతో కీలక సమావేశం నిర్వహించారు.. అందులోనే మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి కీలక బాధ్యతలు అప్పగించాలని నిర్ణయించారు.. ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని 11 నియోజకవర్గాల బాధ్యతలు పెద్దిరెడ్డికి ఇవ్వాలని జగన్ నిర్ణయించినట్టుగా తెలుస్తుండగా.. మరోవైపు.. పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతోన్న వారిపై చర్యలకు దిగింది.నగరి నియోజక వర్గంలో కీలక నేతగా ఉన్నర కేజే కుమార్, కేజే శాంతిలను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్టు ప్రకటించింది వైసీపీ.. ఈ మేరకు లేఖను విడుదల చేశారు చిత్తురు జిల్లా వైసీపీ అధ్యక్షుడు భరత్.. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారంటూ స్థానిక నాయకుల ఫిర్యాదుతో చర్యలు తీసుకున్నట్టు లేఖలో పేర్కొన్నారు వైసీపీ ఎమ్మెల్సీ భరత్.. 'చిత్తూరు జిల్లా నగరి నియోజకవర్గానికి చెందిన కేజే కుమార్ (రాష్ట్ర వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ కార్యదర్శి),



కేజే శాంతి (మాజీ ఈడిగ కార్పొరేషన్ చైర్‌పర్సన్) మరియు వీరి కుటుంబ సభ్యులు.. పార్టీ సిద్ధాంతాలకు మరియు ఆశయాలకు విరుద్ధంగా పనిచేస్తున్నారని స్థానిక నాయకుల ద్వారా జిల్లా పార్టీ కార్యాలయానికి వ్రాతపూర్వకమైన ఫిర్యాదు అందింది.. వారిపై పేర్కొనబడిన అభియోగాలు వాస్తవమని ధృవీకరిస్తూ.. క్షమశిక్షణ కమిటీ సిఫారసు మేరకు..

# హర్యానా అసెంబ్లీ రద్దు- ఎన్నికల వేళ గవర్నర్ దత్తాత్రేయ సంచలనం ..




న్యూఢిల్లీ : హర్యానాలో అసెంబ్లీ ఎన్నికలకు రంగం సిద్ధమవుతోంది. వచ్చే నెల 5న హర్యానాలో ఒకే దశలో ఎన్నికలు జరగబోతున్నాయి. అయితే ఈ ఎన్నికలకు ముందు ఆకస్మికంగా అసెంబ్లీని రద్దు చేయాలని గవర్నర్ బండారు దత్తాత్రేయ నిర్ణయించారు.ఈ మేరకు రాష్ట్రపతికి ప్రతిపాదనలు పంపారు. దీంతో రాష్ట్రపతి కూడా దీన్ని ఆమోదించడంతో హర్యానా అసెంబ్లీని రద్దయినట్లు గవర్నర్ నోటిఫికేషన్ విడుదల చేశారు.ఎన్నికలకు సరిగ్గా 20 రోజుల ముందు ఇలా హర్యానా అసెంబ్లీని రద్దు చేయాల్సిన అవసరం ఏమొచ్చిందనే చర్చ జరుగుతోంది. దీనికి అసలు సమాధానం రాజ్యాంగ సంక్షోభాన్ని నివారించేందుకే అనేది హర్యానా రాజ్ భవన్ వర్గాల మాట. ఏ రాష్ట్రంలో అయినా ఓ అసెంబ్లీ సమావేశానికీ, మరో అసెంబ్లీ సమావేశానికీ మధ్య ఆరు నెలలకు మించి గడువు ఉండకూడదు. ఈ లెక్కన హర్యానాలో చివరి అసెంబ్లీ సమావేశం మార్చిలో జరిగింది. ఆరు నెలలు పూర్తి కావస్తుండటంతో మరో అసెంబ్లీ సమావేశం నిర్వహించాలి. అలా కుదరకపోతే అసెంబ్లీని రద్దు చేసి ఎన్నికలు నిర్వహించాలి.ఇప్పుడు ఎలాగో రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలకు నోటిఫికేషన్ కూడా వచ్చేయడంతో రాజ్యంగ సంక్షోభం తలెత్తకుండా ఉండేందుకు హర్యానా అసెంబ్లీని రద్దు చేయాలని గవర్నర్ దత్తాత్రేయ రాష్ట్రపతికి సిఫార్సు చేశారు. దీంతో రాష్ట్రపతి అసెంబ్లీని రద్దు చేశారు. వాస్తవానికి హర్యానాలో మార్చిలో జరిగిన అసెంబ్లీ సమావేశాల తర్వాత మరో భేటీ జరగాల్సి ఉంది. కానీ రాష్ట్ర ప్రభుత్వంలో భాగస్వామిగా ఉన్న జేజేపీ మద్దతు ఉపసంహరించుకుంది. దీంతో ప్రభుత్వం మైనార్టీలో పడింది. ఈ సమయంలో అసెంబ్లీని నిర్వహిస్తే విపక్షాలు ప్రభుత్వం రాజీనామాకు డిమాండ్ చేస్తాయి. ఈ నేపథ్యంలో సీఎం నాయబ్ సైనీ అసెంబ్లీ భేటీ నిర్వహించకుండా తప్పించుకునేందుకు ఎత్తులు వేశారు. ఇప్పుడు ఎన్నికలు రావడంతో అసెంబ్లీ రద్దు చేయకపోతే రాజ్యాంగ సంక్షోభం తప్పదు. అందుకే గవర్నర్ ఎన్నికల వేళ అసెంబ్లీ రద్దుకు సిఫార్సు చేయాల్సి వచ్చింది.

# బజాజ్‌పై ఇంత నమ్మకం ఎలా ?



అమరావతి :బజాజ్ హౌసింగ్ ఫైనాన్స్ రూ. 6500 కోట్లు పెట్టుబడి పెట్టాలని ఇన్వెస్టర్లను కోరింది. మరీ ఆరు వేల ఐదు వందల కోట్లా ఇంద తీసుకోండి అని ఇన్వెస్టర్లు ఏకంగా రూ.మూడు లక్షల ఇరవై నాలుగు వేల కోట్లు ఇచ్చారు. ఇస్తామని ముందుకు రావడం కాదు ఇచ్చేశారు. ఇప్పుడు ఆ మూడు లక్షల ఇరవై నాలుగు వేల కోట్లు బజాజ్ ఫైనాన్స్ ఖాతాల్లో ఉన్నాయి. షేర్లు అలాట్ చేసిన తర్వాత అలాట్ కాని వారి డబ్బును తిరిగిచ్చేస్తారు. ఈ రెస్పాన్స్ చూసి.. బజాజ్ పై ఇంత నమ్మకం ఎలా అని అందరూ ఆశ్చర్యపోతున్నారు.దేశంలోని ఎన్నో ప్రఖ్యాత కంపెనీలు ఐపీవోలకు వచ్చాయి కానీ.. ఇలా ఏకంగా 63.61 రెట్లు ఓవర్ సబ్ స్క్రైబ్ కావడం అసాధారణం. ఆ కంపెనీపై అంత నమ్మకం ఎలా అనేది చాలా మందికి వండర్ అనిపించవచ్చు కానీ.. బజాజ్ ఫైనాన్స్ నుంచి అప్పు తీసుకున్న ప్రతి ఒక్కడికి లేదా అప్పు తీసుకున్న వారి గురించి తెలిసిన ప్రతి ఒక్కరికీ తెలుసు. బజాన్ ఫైనాన్స్ .. అప్పులు ఎలా ఇస్తుందో వసూలు చేసుకునే విషయంలోనూ అలాగే ఉంటుంది. అందుకే హౌసింగ్ ఫైనాన్స్ కోసం ఐపీవోకి వచ్చినా .. అంతా ఆ తాను ముక్కే కాబట్టి.. ముక్కు పిండి అయినా భారీగా వడ్డీలు వసూలు చేసి లాభాలను ఆర్జిస్తుందని.. షేర్ వాల్యూ ఊహించనంతగా పెరుగుతుందని డిసైడయ్యారు. అందుకే ఆ స్పందన వచ్చింది.బజాజ్ ఎలక్ట్రానిక్ అనే షోరూములు చిన్న చిన్న పట్టణాల్లో ఉన్నాయి. ఎలక్ట్రానిక్ వస్తువుల్ని అమ్ముకోవడం వారి ప్రధాన వ్యాపారం కాదు. మధ్యతరగతి వారికి అప్పులిచ్చి ఈఎంఐలు పిండుకోవడమే వ్యాపారం. రెండు విధాలుగా లాభం. అన్ని వ్యాపారాల్లోనూ అలా రాలేదు కాబట్టి చిన్న చిన్న దుకాణాలతోనూ ఒప్పందాలు చేసుకున్న అప్పులిస్తోంది. కట్టకపోతే వారు ఎలా వసూలు చేసుకోవాలో అలా చేసుకుంటారు. ఈ విషయంలో బజాజ్ ఫైనాన్స్ పై ఎన్నో ఆరోపణలు ఉన్నాయి. కానీ వ్యాపారం.. వ్యాపారమే !

# దూసుకొస్తున్న వందే భారత్ మెట్రో రైళ్లు.. సూపర్ ఫీచర్స్, త్వరలోనే ప్రారంభం



అమరావతి : భారతీయ రైల్వే పైన కేంద్ర ప్రభుత్వం ప్రధానంగా దృష్టి సారిస్తున్న విషయం తెలిసిందే. రైల్వేను అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో అభివృద్ధి చేస్తూ టెక్నాలజీతో హై స్పీడ్ రైళ్లను అందుబాటులోకి తెచ్చింది.వందే భారత్ ఎక్స్ప్రెస్ రైళ్ళు భారతీయ రైల్వే ఇన్నోవేషన్ కి సరికొత్త అర్థాన్ని చెబుతున్నాయి. ఇప్పటికే ప్రయాణికులను తక్కువ సమయంలో తమ గమ్యస్థానాలకు చేరవేయడం లక్ష్యంగా పెట్టుకున్న భారతీయ రైల్వే వందే భారత్ రైళ్లతో ఆ పని చేస్తుంది.

**త్వరలో తొలి వందే భారత్ మెట్రో రైలు**

ఇక ఇదే క్రమంలో మళ్లీ మరో కొత్త మోడల్ రైళ్ళను అందుబాటులోకి తీసుకువచ్చేందుకు భారతీయ రైల్వే సిద్ధమైంది. వందే భారత్ మెట్రో రైళ్ళను ప్రారంభించాలని రైల్వే శాఖ సన్నద్ధమైంది. ఈ క్రమంలోనే భారతదేశపు మొట్టమొదటి వందే భారత మెట్రో రైలు సెప్టెంబర్ 16వ తేదీన ఘనంగా ప్రారంభించేందుకు సిద్ధమైంది. భారతదేశపు మొట్టమొదటి వందే భారత్ మెట్రో రైలు గుజరాత్ రాష్ట్రంలోని భుజ్ అహ్మదాబాద్ మార్గంలో మొదట నడవనుంది.

**తొలి వందేభారత్ మెట్రో రైలు షెడ్యూల్ ఇదే**

వారానికి ఆరు రోజులు పాటు ఈ రైలు నడవనుంది. ప్రతిరోజు రైలు భుజ్ నుండి ఉదయం 5.05 నిమిషాలకు బయలుదేరి 1050 నిమిషాలకు అహ్మదాబాద్ చేరుకుంటుంది. తిరిగి సాయంత్రం 5 గంటల 30 నిమిషాలకు అహ్మదాబాద్ లో బయలుదేరి 11.10 నిమిషాలకు భుజ్ చేరుకుంటుంది. ఈ రైలు మొత్తం ఐదు గంటల 45నిమిషాలలో ప్రయాణాన్ని పూర్తి చేస్తుంది. మొత్తం తొమ్మిది స్టేషన్లలో రెండు నిమిషాల పాటు రైలు హాల్టింగ్ తీసుకుంటుంది.

**వందే భారత్ మెట్రో విశేషాలు, ప్రత్యేకతలు ఇవే**

తక్కువ సమయంలో ప్రయాణాన్ని పూర్తి చేయడంతో పాటు ఈ వందే భారత్ మెట్రో రైలులో విశేషాలు దానిలో ఉండే ప్రత్యేకతల విషయానికి వస్తే వందే భారత్ రైలు మాదిరిగానే ఈ వందే భారత్ మెట్రో ట్రైన్ కూడా పూర్తిగా ఎయిర్ కండిషన్డ్ ట్రైన్. ఈ రైళ్లకు ప్రత్యేకమైన కోచ్ కాన్ఫిగరేషన్ ఉంటుంది. నాలుగు కోచ్ లు కలిపి ఒక యూనిట్ గా ఉంటాయి.

**100 కిలోమీటర్ల నుండి 250 కిలోమీటర్ల వేగంతో వందే భారత్ మెట్రో**

ఆటోమెటిగ్గా డోర్లు తెరుచుకోవడం మూసుకోవడం ఈ రైలుకు ఉండే ప్రత్యేకత. మొదట ఈ రైలును 12 కోచ్ లతో ప్రారంభిస్తున్నారు. ఇక ప్రయాణికుల రద్దీ దృష్ట్యా 16 కోచ్ ల వరకు విస్తరించే అవకాశం ఉంది. ఈ రైలు 100 కిలోమీటర్ల నుండి 250 కిలోమీటర్ల వేగంతో పరుగులు పెట్టేలా రూపొందించారు. ఇక గుజరాత్ లో మొదలవుతున్న ఈ వందే భారత్ మెట్రో సక్సెస్ అయితే దేశవ్యాప్తంగానూ వందే భారత్ మెట్రో రైళ్ళను విస్తరించే అవకాశం లేకపోలేదు.

# కలిసొచ్చిన పండుగ సీజన్.. దేశవ్యాప్తంగా 1.1 లక్షల ఉద్యోగాలు



అమరావతి : భారతదేశంలో పండుగ సీజన్ మొదలైపోయింది. ఈ సమయంలో తమ కస్టమర్లకు మెరుగైన సేవలను అందించాలనే ఉద్దేశ్యంతో.. ఈ కామర్స్ సంస్థలు భారీ ఉద్యోగాలను సృష్టిస్తున్నాయి.ఇప్పటికే ఈ జాబితాలో మీషో చేరింది. ఇప్పుడు తాగాజా అమెజాన్ అడుగుపెట్టింది.అమెజాన్ ఇండియా 1.1 లక్షలకు పైగా సీజనల్ ఉద్యోగాలను కల్పించనున్నట్లు ఒక ప్రకటనలో వెల్లడించింది. ముంబై, ఢిల్లీ, పూణే, బెంగళూరు, హైదరాబాద్, కోల్‌కతా, లక్నో, చెన్నై వంటి నగరాల్లో ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగాలు కల్పించనున్నట్లు సమాచారం. ఇందులో మహిళలు, వికలాంగుల సంఖ్య భారీగా ఉండనున్నట్లు తెలుస్తోంది.దేశంలోని అన్ని ప్రాంతాల కస్టమర్ల అవసరాలను సకాలంలో తీర్చడానికి అమెజాన్ ఈ ఉద్యోగాలను సృష్టించింది. పండుగ సీజన్‌లో.. భారతదేశం అంతటా 1 లక్షకు పైగా ఉపాధి అవకాశాలను కల్పిస్తున్న అమెజాన్ చర్య ప్రశంసనీయమైన కేంద్ర కార్మిక %ఉ% ఉపాధి మంత్రి 'మన్సుఖ్ మాండవియా' పేర్కొన్నారు.

**ప్రాజెక్ట్ ఆశ్రయ్**

అమెజాన్ ఇండియా ప్రాజెక్ట్ ఆశ్రయ్ వంటి కార్యక్రమాలను కూడా ప్రవేశపెట్టింది. దీని ద్వారా నగరాల్లో డెలివరీ అసోసియేట్‌ల కోసం ప్రత్యేక విశ్రాంతి పాయింట్లు ఏర్పాటు చేస్తోంది. ఇవి ఢిల్లీ NCR, ముంబై, బెంగళూరు వంటి నగరాల్లో మాత్రమే అందుబాటులో ఉన్నాయి.

**మూడు నెలల్లో భారీగా ఉద్యోగాలు.. ఈ రంగాల్లోనే అధికం**

అమెజాన్ సుశ్రుత అనే ఒక సంక్షేమ కార్యక్రమాన్ని కూడా ప్రారంభించింది. దీని ద్వారా ట్రక్ డ్రైవర్‌లకు ముందస్తుగా గుర్తించడం, రోగనిర్ధారణ చేయడం, ఎంచుకున్న ప్రాంతాలలో ఆరోగ్య శిబిరాల ద్వారా ఆరోగ్య సంరక్షణ సహాయాన్ని అందిస్తుంది. అంతే కాకుండా అమెజాన్ ఇండియా తన ఉద్యోగులకు ఆన్‌సైట్ వైద్య సదుపాయాల వంటి వివిధ సౌకర్యాలను అందజేస్తుంది.

# జగన్‌తో సెల్ఫీ దిగిన కానిస్టేబుల్‌కు ఛార్జిమెమో!



అమరావతి: గుంటూరు జిల్లా కారాగారం వద్ద బుధవారం వైకాపా అధినేత జగన్‌తో సెల్ఫీ తీసుకున్న జైలు కానిస్టేబుల్ ఆయేషాబానుకు ఛార్జి మెమో ఇస్తామని జైలర్ రవిబాబు తెలిపారు.ఆమె వివరణ ఆధారంగా కమిటీ వేసి తదుపరి చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. జైలులో ఉన్న మాజీ ఎంపీ నందిగం సురేష్‌ను పరామర్శించి వెలుపలకు వచ్చిన జగన్‌తో కానిస్టేబుల్ ఆయేషాబాను తన కుమార్తెతో వచ్చి సెల్ఫీ తీసుకున్నారు. ఇది సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయింది. విధి నిర్వహణను పక్కన పెట్టి ఆమె ఇలా చేయడంపై విమర్శలొచ్చాయి. ఈ అంశంపై జైలు సూపరింటెండెంట్ రఘుతో మాట్లాడేందుకు ప్రయత్నించగా ఆయన అందుబాటులోకి రాలేదు.

# వైసీపీ నేతలకు సుప్రీంలో బిగ్ రిలీఫ్..!



అమరావతి : వైసీపీ నేతలకు సుప్రీంకోర్టులో ఊరట లభించింది. టీడీపీ కార్యాలయం పై దాడి కేసులో వైసీపీ ముఖ్య నేతల పైన కేసులు నమోదయ్యాయి. ఇప్పటికే ఈ కేసులో మాజీ ఎంపీ నందిగం సురేశ్ ను అరెస్ట్ చేసారు.ఇతర నేతలు ఈ కేసులో ముందస్తు బెయిల్ కోసం హైకోర్టును ఆశ్రయించారు. అక్కడ కోర్టు వీరి అభ్యర్ధన తిరస్కరిస్తూ నిర్ణయం తీసుకోవటంతో...వీరు సుప్రీంకోర్టును ఆశ్రయించారు.టీడీపీ కార్యాలయం పై దాడి కేసులో వైసీపీ నేతలకు సుప్రీంకోర్టు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. టీడీపీ కార్యాలయం పై దాడి వెనుక వైసీపీ నేతలు ఎమ్మెల్సీ అప్పిరెడ్డి, తలశిల రఘురాం, దేవినేని అవినాశ్ తో పాటుగా మాజీ మంత్రి జోగి రమేష్ ఉన్నారని పోలీసులు కేసు నమోదు చేసారు. వీరి అనుచరులు పార్టీ కార్యాలయం పైన దాడి చేసి విధ్వంసానికి కారణమయ్యారనే ఫిర్యాదులతో ఈ కేసు నమోదు చేసారు. దీంతో, ఈ కేసులో ఉన్న వైసీపీ నేతలు ముందస్తు బెయిల్ కోసం హైకోర్టును ఆశ్రయించారు. అక్కడ విచారణ అనంతరం వైసీపీ నేతల అభ్యర్ధనను తిరస్కరించారు.దీంతో, ఈ నేతల కోసం పోలీసులు ప్రయత్నిస్తున్నారు. వీరు సుప్రీంకోర్టులో ముందస్తు బెయిల్ కోసం పిటీషన్లు దాఖలు చేసారు. ఇటు ఇదే కేసులో మాజీ ఎంపీ నందిగం సురేష్ ను అరెస్ట్ చేయగా..ప్రస్తుతం గుంటూరు జైలులో రిమాండ్ లో ఉన్నారు. ఇక..విచారణ తరువాత సుప్రీంకోర్టు కండీషన్లతో నందిగం సురేశ్ తో సహా ఈ కేసులో ఉన్న వైసీపీ నేతలకు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. కేసు విచారణకు సహకరించాలని సూచించింది. పాస్ పోర్టు లు అధికారులకు అప్పగించాలని నిర్దేశించింది. ఈ కేసును నవంబర్ 4కు వాయిదా వేసింది.

# శరన్నవరాత్రి ఉత్సవాలు ఎప్పుడు ప్రారంభం

## కలశ స్థాపన, పూజ శుభ సమయం ఎప్పుడంటే



అమరావతి : హిందూ మతంలో శరన్నవరాత్రి పండుగకు ప్రత్యేక ప్రాముఖ్యత ఉంది. ఈ పండుగ దుర్గాదేవికి అంకితం చేయబడింది. ఒక సంవత్సరంలో రెండు ప్రధాన నవరాత్రులు ఉన్నాయి.ఒకటి చైత్ర నవరాత్రులు.. మరొకటి శారదీయ నవరాత్రులు అంతేకాదు ఏడాదిలో రెండు రహస్య నవరాత్రులు కూడా జరుపుకుంటారు. శారదీయ నవరాత్రులు లేదా శరన్నవరాత్రులను ఆశ్వయుజ మాసంలోని శుక్ల పక్షం ప్రతిపాద తేదీ రోజు నుంచి ప్రారంభమవుతాయి. ఈ పండుగ 9 రోజుల పాటు జరుగుతుంది. ఈ పండుగ 9 రోజులు నవదుర్గ అని పిలువబడే దుర్గాదేవికి చెందిన తొమ్మిది విభిన్న రూపాలకు అంకితం చేయబడింది.ఈ తొమ్మిది రోజులు భక్తులు ఉపవాసం ఉండి, ఆలయాలను సందర్శించి దుర్గమ్మకి ప్రత్యేక పూజలు చేస్తారు. దుర్గా అష్టమి, నవమి రోజున కన్యా పూజ నిర్వహిస్తారు, దీనితో నవరాత్రి ఉత్సవాలు ముగుస్తాయి. మర్నాడు దశమి తిథి రోజున దసరా ఉత్సవాన్ని జరుపుకుంటారు. నవరాత్రులలో దుర్గాదేవి తన భక్తులపై కరుణ కలిగి ఉంటుందని.. విశేషమైన ఆశీస్సులు ఇస్తుందని నమ్ముతారు. ఇది చెడుపై మంచి సాధించిన విజయానికి చిహ్నంగా కూడా పరిగణించబడుతుంది.

**శరన్నవరాత్రి ఉత్సవాలు 2024 ఎప్పుడు?**

పంచాంగం ప్రకారం ఆశ్వయుజ మాసంలోని శుక్ల పక్షం ప్రతిపద తిథి అక్టోబర్ 3న అర్ధరాత్రి 12.19 గంటలకు ప్రారంభమై.. మర్నాడు అంటే అక్టోబర్ 4న తెల్లవారుజామున 2.58 గంటలకు ముగుస్తుంది. ఉదయ తిథి ప్రకారం ఈ శారదీయ నవరాత్రులు గురువారం అక్టోబర్ 3, 2024 నుంచి ప్రారంభమవు తాయి. ఈ పండుగ అక్టోబర్ 12, 2024 శనివారం ముగుస్తుంది.

**కలశ స్థాపన ముహూర్తం 2024**

నవరాత్రులలో మొదటి రోజు అంటే అక్టోబర్ 3న కలశ స్థాపనతో పాటు దుర్గామాత దేవి మొదటి రూపమైన శైలపుత్రిని పూజించి ఉపవాసం ఉంటారు. ఈ సంవత్సరం ఘట స్థాపన అంటే కలశ స్థాపన శుభ సమయం అక్టోబర్ 3వ తేదీ ఉదయం 6:15 నుండి 7:22 వరకు ఉంటుంది. దీనితో పాటు కలశ స్థాపనకు మరొక శుభ సమయం ఉంది. అది అభిజిత్ ముహూర్తం. ఇది ఉదయం 11:46 నుంచి మధ్యాహ్నం 12:47 వరకు ఉంటుంది. ఈ సమయంలో దసరా నవరాత్రి ఉత్సవాళ కోసం కలశాన్ని ప్రతిష్టించ వచ్చు.

**దుర్గా అష్టమి 2024 ఎప్పుడు?**

ఆశ్వీయుజ మాసంలోని శుక్ల పక్షం అష్టమి తిథి రోజున దుర్గాష్టమి జరుపుకుంటారు. ఈ సంవత్సరం దుర్గాష్టమి అక్టోబర్ 11 శుక్రవారం వచ్చింది. ఈ రోజున కన్యా పూజ నిర్వహిస్తారు.

**2024 మహానవమి ఎప్పుడు (మహా నవమి 2024 తేదీ)**

హిందూ క్యాలెండర్ ప్రకారం ఈ సంవత్సరం మహానవమి కూడా అక్టోబర్ 11 న జరుపుకుంటారు. అయితే నవమి హవనం అక్టోబర్ 12, శనివారం జరుగుతుంది.

**శరన్నవరాత్రులు 2024 తేదీలు, అమ్మవారి అలంకారం**

నవరాత్రి మొదటి రోజు: 3 అక్టోబర్ 2024 శైలపుత్రి అవతారం, పూజ .. ఘటస్థాపన రోజు.

నవరాత్రి రెండవ రోజు: 4 అక్టోబర్ 2024 అమ్మవారి బ్రహ్మచారిణి ఆరాధన రోజు.

నవరాత్రి మూడవ రోజు: 5 అక్టోబర్ 2024, చంద్రఘంట మాత ఆరాధన రోజు.

నవరాత్రి నాల్గవ రోజు: 6 అక్టోబర్ 2024, తల్లి కూష్మాండ ఆరాధన రోజు.

నవరాత్రి ఐదవ రోజు: 7 అక్టోబర్ 2024, అమ్మవారి స్కందమాత ఆరాధన రోజు.

నవరాత్రి ఆరవ రోజు: 8 అక్టోబర్ 2024, కాత్యాయని దేవి ఆరాధన రోజు.

నవరాత్రి ఏడవ రోజు: 9 అక్టోబర్ 2024, సరస్వతీ ఆవాహనం కాళరాత్రి ఆరాధన రోజు.

నవరాత్రి ఎనిమిదవ రోజు: 10 అక్టోబర్ 2024, సిద్ధిదాత్రి , దుర్గాష్టమి మహా గౌరీ ఆరాధన రోజు.

నవరాత్రి తొమ్మిదవ రోజు: 11 అక్టోబర్ 2024, ఆయుధ పూజ సిద్ధిదాత్రి, మహాగౌరీ ఆరాధన రోజు.

విజయదశమి: 12 అక్టోబర్ 2024, విజయ దశమి వేడుక, దుర్గా నిమజ్జనం

# రాష్ట్రాల మధ్య విభేదాలు సృష్టిచ్చొద్దు.. కౌశిక్ రెడ్డిపై మంత్రి పొన్నం ఫైర్..



హైదరాబాద్ : ప్రశాంతంగా ఉన్న తెలుగు రాష్ట్రాల మధ్య విభేదాలు సృష్టించవద్దని కాంగ్రెస్ సీనియర్ నేత, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ అన్నారు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ దెబ్బతీయడానికి ఎవరు ప్రయత్నించినా ఊరుకునే ప్రసక్తే లేదని పొన్నం స్పష్టం చేశారు.శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే ఎరైనా సహించేది లేదని పేర్కొన్నారు. ఇళ్ల దాడులు చేయడం సరైన పద్ధతి కాదని చెప్పారు. తెలుగు రాష్ట్రాలు విడిపోయి.. ప్రజలు అన్నదమ్ముల ఉంటున్నారని.. ఇలా వ్యాఖ్యలు చేయడం మంచి కాదని చెప్పారు.వ్యక్తుల మధ్య విభేదాలను ప్రాంతాల మధ్య విభేదాలు మార్చవద్దని కోరారు. మరోవైపు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను పోలీసులు హౌస్ అరెస్ట్ చేస్తున్నారు. పాడి కౌశిక్ రెడ్డిని ఇంటి నుంచి బయటకు రాకుండా పోలీసులు అడ్డుకున్నారు. ఇంట్లోనే ఉండాలని చెప్పారు. ఎమ్మెల్యే హరీశ్ రావును కూడా పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలు గాజులు, చీర కట్టుకుని తిరగాలని పాడి కౌశిక్ రెడ్డి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడంతో దుమారం చెలరేగింది. కౌశిక్ రెడ్డి అరెకపూడి గాంధీ టార్గెట్ వ్యాఖ్యలు చేశారు.అరెకపూడి ఇంటికెళ్లి బీఆర్ఎస్ కండువా కప్పుతానని చెప్పాడు. దీనికి ప్రతిగా.. తానే కౌశిక్ రెడ్డి ఇంటికి వెళ్తానని చెప్పారు. దీంతో చూసుకుందాం రా అని కౌశిక్ సవాల్ విసిరారు. తనకే సవాల్ విసురుతావా అని గాంధీ తనే అనుచరులతో కలిసి కౌశిక్ రెడ్డి ఇంటికి వచ్చాడు. దీంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. కౌశిక్ ఇంటిపై కోడి గుడ్లు, టమాటాలు, రాళ్లతో దాడి చేసే ప్రయత్నం చేశారు. పోలీసులు వారిని అడ్డుకున్నారు.

# SC grants bail to Delhi CM Arvind Kejriwal in liquor policy scam case

New Delhi: In a crucial judgment pronounced on Friday, the Supreme Court has granted bail to Delhi Chief Minister Arvind Kejriwal in the corruption case linked to the alleged liquor policy scam.He was released on subject to bail bonds of Rs 10 lakhs.The verdict was pronounced by a two-judge bench presided over by Justice Surya Kant. The court also directed Arvind Kejriwal not to make any public comment on merits of the case.The court observed that there is no impediment in arresting a person who is already in custody in another case for purposes of probe."Prolonged incarceration amounts to unjust deprivation of liberty," Justice Kant said in a verdict.Apart from seeking bail, CM Kejriwal has also filed a distinct plea challenging his arrest by the Central Bureau of Investigation (CBI) in the liquor 'scam' and the subsequent remand.Last week, the Bench of Justices Kant and Bhuyan, reserved its decision after hearing the oral arguments advanced by senior advocate Abhishek Manu Singhvi, representing the Aam Aadmi Party (AAP) supremo, and Additional Solicitor General (ASG) S.V. Raju, who appeared on behalf of the CBI.During the hearing, Singhvi contended that the CBI did not arrest CM Kejriwal for two years but made an "insurance arrest in a hurry" to prevent his release in the money laundering case. The CBI arrested Kejriwal for "his non-cooperation and evasive replies" but there were several apex court judgments that held that cooperation with the probe should not mean that the accused should incriminate himself and confess to the offences alleged, he said.Singhvi added that CM Kejriwal, a constitutional func-



tionary holding the position of Delhi Chief Minister, satisfied the triple test for grant of bail. "He is not a flight risk, he will turn up to answer the questions of the investigative agency, and cannot tamper with documents, running into lakhs of pages, and digital evidence after two years," he submitted.On the other hand, the central agency apprehended that the release of CM Kejriwal would turn many witnesses "hostile" and urged the apex court to not release him on bail. ASG Raju said that many candidates of the AAP in the Goa Assembly election came forward to give their statements to the central agency only after CM Kejriwal was arrested."They (witnesses) will turn hostile if your lordships release Kejriwal on bail," he argued. He argued that CM Kejriwal's plea for bail should be remanded back to the trial court and he should not have petitioned the Delhi High Court for bail in the first instance. The ASG submitted that arrest is a part of investigation and ordinarily, an investigating officer will not require any permission from a court to make an arrest. "But, in the present case, there was an order of the court granting the power (to arrest)," he said. He added that when an arrest is made pursuant to an order of the court, an accused cannot take a plea of violation of fundamental rights.Recently, the top court allowed bail pleas of senior AAP leader and former Delhi Deputy Chief Minister Manish Sisodia, BRS leader K. Kavitha, and AAP's former communication-incharge Vijay Nair in the excise policy case.In his special leave petition filed before the Supreme Court, the Aam Aadmi Party (AAP) convenor challenged his arrest and subsequent remand orders while also pressing for bail in the corruption case. On the other hand, seeking dismissal of CM Kejriwal's plea, the CBI said that the AAP supremo was simply attempting to politically sensationalise the matter, despite repeated orders passed by various courts being inclined with the commission of the offences, for which cognisance already has been taken.The agency said that while CM Kejriwal "does not hold any ministerial portfolio in Government National Capital Territory (GNCT) of Delhi, all decisions of the government, as well as the party, are taken on his concurrence and directions", adding that these include not only the decisions in Delhi but also throughout the country where AAP has a presence.The Supreme Court, on July 12, ordered CM Kejriwal to be released on interim bail in connection with the money laundering case lodged by the Enforcement Directorate (ED). However, he was not able to walk out of jail since he was arrested by the CBI.Meanwhile, a Delhi court on Wednesday extended till September 25 the judicial custody of CM Kejriwal, who was produced through video conferencing from Tihar Jail upon expiry of previously granted judicial custody.

# Sandeep's Laptop Full of Multiple Nude Male Photos, Explosive Evidence Finally Found!

Sandeep's actions seem like a Pandora's box! The state is shaken by the R G Kar hospital scandal. In the case of the rape and murder of a young female doctor, Sandeep Ghosh, former principal of R G Kar hospital, is being subjected to an intense CBI interrogation.Meanwhile, Sandeep has been arrested by the CBI in a case of financial corruption at the hospital. He is now residing in Presidency Jail.

Explosive Evidence Found in Sandeep Case

The CBI is investigating former principal of R G Kar hospital, Sandeep Ghosh, and the Enforcement Directorate (ED) is also actively involved. As the investigation progresses, more and more of Sandeep's corrupt deeds are being exposed. When Sandeep's laptop, hidden at a relative's house, was finally opened, it felt like a bomb exploded! The laptop contained multiple nude photos of men.According to sources, the laptop was hidden at a relative's house out of fear of being caught. However, during an extensive search, the ED managed to recover it. The laptop reportedly contains a large collection of nude male photos, alongside Excel files detailing financial transactions and tender-related documents.With this explosive evidence, suspicions surrounding Sandeep are growing. The question now is whether Sandeep Ghosh is homosexual. Another of Sandeep's actions has recently come to light. In 2017, he was accused of sexually harassing a male nurse at Hong Kong's Queen Elizabeth Hospital, an incident that also led to his imprisonment.The male nurse accused Sandeep of entering his chamber while he was changing clothes, slapping him several times on the buttocks, and saying,

# Declare Bengal's independence from Modi rule, Bangladesh Islamist tells Mamata

Bangladeshi Islamic radical Jashimuddin Rahmani Hafi, who was released after Hasina's fall by the interim government, has asked West Bengal Chief Minister Mamata Banerjee to "free Bengal from Modi's rule and declare its independence".In the viral video, Rahmani, the chief of the Ansarullah Bangla Team (ABT), an al-Qaida-affiliated terrorist outfit, also warned of "breaking up" India and "hoisting Islamist flags in Delhi".Al-Qaida in the Indian Subcontinent (AQIS), to which the ABT owes allegiance, is a

banned outfit in India.A Dhaka-based fact-checker confirmed to India Today Digital that the video of Jashimuddin, probably shot in a hospital ward, was genuine. It was likely shot in the first week of September as Rahmani referred to "one month of the revolution" of Sheikh Hasina's ouster in the video. The "revolution" was a reference to the protests in Bangladesh that ended on August 5, after Sheikh Hasina fled the country.Rahmani, who was jailed for five years for murdering a blogger, was released on parole in August, weeks after a military-backed interim government took charge under Nobel-laureate Muhammad Yunus.

RAHMANI WARNS WILL GET 'CHICKEN'S NECK BLOCKED BY CHINA'

Islamic extremist Jashimuddin Rahmani, who is known for his extremist views and links to Pakistan-based terrorist groups, called for the secession of West Bengal while vowing support for separatist movements across India."We will tell Mamata Banerjee of West Bengal to free Bengal from Modi's rule and declare independence," Jashimuddin Rahmani said in the inflammatory monologue. The Islamic terrorist also warned India against any aggressive actions towards Bangladesh." Bangladesh is not like Sikkim or Bhutan. It is a country of 18 crore Muslims," Rahmani said, suggesting that any provocation would result in strategic retaliation.He then threatened to enlist China's help in cutting off India's northeastern states by cutting the Siliguri corridor, often referred to as the "chicken's neck",a 20-kilometre narrow stretchconnecting the northeastern region to rest of India."If you take a step towards Bangladesh, we will ask China to close the chicken's neck [Siliguri corridor]. We will tell the Seven Sisters [Northeastern states] to join the freedom movement," Rahmani was said saying in the video.Rahmani's message to West Bengal CM Mamata Banerjee comes at a sensitive time when hergovernment is facing an unprecedented wrathof the people following the rape and murder of a 31-year-oild trainee doctor in Kolkata's RG Kar Medical College and Hospital.

JASHIMUDDIN RAHMANI EXHORTS PAKISTAN TO HELP KASHMIRIS

Rahmani, whose outfit Ansarullah Bangla Team (ABT) was banned by the Sheikh Hasina government, referred to the Khalistani movement in Punjab and the terrorism in Jammu and Kashmir, while talking about "disintegrating" India.In the 30-minute-long video, terror-monger Rahmani warned India that Bangladesh's "Tawhid population", a reference to Islamic unity, would rise up if Bangladesh was challenged by India."It is a country of 18 crore Muslims. This is our sacred land. If you dare to look this way, your eyes will be taken out... Take a step forward, and your legs will be broken... Reach out, and your hands will be cut off...," Jashimuddin Rahmani threatened in the video."The day is not far when your country too will be broken, and the flags of the Tawhid will flutter in Delhi," the terrorist added.The ABT chief, who has openly supported al-Qaida and its branch in the Indian subcontinent



(AQIS), sought assistance from Pakistan and Afghanistan to "liberate Kashmir" and advocated for Khalistan."Tell Kashmir to get ready for freedom. Pakistan and Afghanistan together will help Kashmir gain independence. We will work for the freedom of Kashmir," he said. Jashimuddin Rahmani, who was jailed under Bangladesh's anti-terror laws during Sheikh Hasina's rule, also warned India against associating with the former Bangladesh PM."Stay away from Hasina, she herself is rotten, and she will spoil you too. I will tell India not to dance around with Hasina," he added in the video.

JASHIMUDDIN RAHMANI AND HIS ATB A THREAT TO INDIA

Jashimuddin Rahmani, the leader of the terror outfit Ansarullah Bangla Team (ABT), poses a serious threat to India's security. Rahmani's release raised alarms for India, especially given ABT's strong ties to al-Qaida in the Indian Subcontinent (AQIS) and its efforts to establish a jihadi network within India through sleeper cells.In recent years,terrorists of ABT have been arrested in Assam, including during a foiled terror plot in May 2024. Intelligence reports suggest that ABT has partnered with Pakistan-based Lashkar-e-Taiba (LeT) to carry out attacks, particularly in India's northeastern region.That Bangladesh has freed such a terrorist and is allowing him to spread messages of hatred is a matter of concern for India.

# Nurse Fends Off Gang-Rape Attempt, Cuts Doctor's Private Parts With Blade



A month after a trainee doctor was raped and murdered in Kolkata, sparking anger and protests nationwide, a gang-rape attempt has been made on a nurse at a private hospital in Bihar.Police said one of the assaulters was a doctor, who is also the administrator of the institution, and the nurse managed to escape after inflicting a cut on his private parts with a blade.The nurse was wrapping up work at the RBS Health Care Centre in Gangapur under the Musrighararari police station limits in Samastipur district on Wednesday night when hospital administrator Dr Sanjay Kumar and two of his associates - all of whom were drunk - tried to rape her.Trying to free herself from the clutches of Dr Kumar and the others, the nurse used a blade to slash at the doctor's genitals. She managed to escape and dial the police after hiding in a field outside the hospital.Deputy Superintendent of Police Sanjay Kumar Pandey said a team was rushed to the hospital and, after making sure that the nurse was safe, three people were arrested, including the doctor. The other two accused have been identified as Sunil Kumar Gupta and Awadhesh Kumar.Mr Pandey said the men had locked the hospital from the inside and turned off the CCTV cameras before trying to sexually assault the nurse. "The presence of mind and courage shown by the survivor is praiseworthy," he said.The police have recovered half a bottle of liquor, the blade used by the nurse, blood-stained clothes and three cellphones.Officials said the three men had been drinking before trying to assault the nurse and they will also be charged under prohibition laws because Bihar is a dry state.

రాయల్ జర్నలిజం దినపత్రిక ROYAL JOURNALISM

రాయల్ సినిమా




రాయల్ స్పోర్ట్స్

# తెలుగు త్రిష వెర్సస్ తమిళ త్రిష

తెలుగు, తమిళ భాషల్లో ఒకప్పుడు నంబర్ వన్ కథానాయిక స్థానానికి గట్టి పోటీదారుగా ఉండేది త్రిష. సిమ్రన్ తర్వాత ఆ స్థాయిలో దక్షిణాదిన ఆధిపత్యం చలాయించిన హీరోయిన్ ఆమే. ఐతే కొన్నేళ్ల తర్వాత ఆమె ప్రభ తగ్గిపోయింది. కెరీర్ ముగింపు దశకు వచ్చేయడంతో పెళ్లి వైపు అడుగులు వేయాలనుకుంది. కానీ ఆ బంధం నిశ్చితార్థం వరకే పరిమితమైంది. ఆపై మళ్లీ ఆమె సినిమాల్లో బిజీ అయింది. ఆశ్చర్యకరంగా సెకండ్ ఇన్నింగ్స్‌లో మళ్లీ ఆమె మంచి స్థాయిని అందుకుంది. తమిళం, తెలుగులో పెద్ద పెద్ద సినిమాల్లో నటిస్తూ బిజీ యాక్ట్రెస్ అయిపోయింది. గత ఏడాది విజయ్ మూవీ 'లియో'లో ఆమెనే కథానాయికగా నటించింది. ఇప్పుడు కమల్ హాసన్ మూవీ 'థగ్ లైఫ్'బీ అజిత్ సినిమా 'విడా ముయర్చి'తో పాటు తెలుగులో మెగాస్టార్ చిరంజీవి సరసన 'విశ్వంభర'లో త్రిష నటిస్తుండడం విశేషం. సంక్రాంతికి అటు తమిళంలో, ఇటు తెలుగులో త్రిష నటించిన భారీ చిత్రాలు విడుదల కాబోతున్నాయి. చిరు సినిమా 'విశ్వంభర' జనవరి 10కి ఎప్పుడో ఫిక్స్ చేసిన సంగతి తెలిసిందే. ఇక అజిత్ మూవీ 'విడా ముయర్చి'ని ముందు దీపావళికి అనుకున్నారు కానీ.. ఇప్పుడు ఆలోచన మారింది. షూట్ ఆలస్యం అవుతుండడంతో ఆ మూవీని సంక్రాంతికి వాయిదా వేశారు. ఆ పండక్కి సినిమా రావడం ఖాయం. తమిళంలో వేరే సినిమాలు కూడా రేసులో ఉన్న అందరి దృష్టి అజిత్ మూవీ మీదే ఉండనుంది. తెలుగులో కూడా 'విశ్వంభర'నే నంబర్ వన్ మూవీగా మారబోతోంది. ఇలాంటి రెండు భారీ చిత్రాల్లో త్రిషనే కథానాయికగా నటించడం విశేషమే. 20 ఏళ్ల కెరీర్ తర్వాత, 40 ఏళ్ల వయసులో ఇంత క్రేజీ సినిమాల్లో కథానాయికగా సంక్రాంతి లాంటి క్రేజీ సీజన్లో ప్రేక్షకులను పలకరించబోతుండడం చాలా ప్రత్యేకం.

# రెజీనా.. ఇప్పటికైనా క్లిక్కయ్యేనా?



కొంతమంది హీరోయిన్స్ అందం, అభినయం ఉన్న కూడా ఆశించిన స్థాయిలో కమర్షియల్ స్టార్ హీరోయిన్ గా ఎదగలేకపోతారు. అలాంటి వారిలో రెజీనా కాసాండ్రా కూడా ఉంటుంది. ఈ బ్యూటీ 2005లో మాతృభాష తమిళ్ లో హీరోయిన్ గా కెరియర్ స్టార్ట్ చేసింది. అయితే 2010లో శివ మనసులో శృతి అనే సినిమాతో టాలీవుడ్ లోకి అడుగుపెట్టింది. సుధీర్ బాబు హీరోగా తెరకెక్కిన మొదటి చిత్రం ఇది. ఈ మూవీ ఆశించిన స్థాయిలో సక్సెస్ కాలేదు.తరువాత ప్రవీణ్ సత్తారు దర్శకత్వంలో సందీప్ కిషన్ కి జోడీగా రొటీన్ లవ్ స్టోరీ మూవీ చేసింది. ఈ మూవీ బాగుందనే టాక్ సొంతం చేసుకుంది. తరువాత రారా క్రిష్ణయ్య చిత్రంలో మరల సందీప్ కిషన్ తో జతకట్టింది. అయితే రవితేజతో చేసిన పవర్, సాయి ధరమ్ తేజ్ మొదటి చిత్రం పిల్లా నువ్వు లేని జీవితం రెజీనాకి కమర్షియల్ బ్రేక్ ఇచ్చాయి. అక్కడి నుంచి వరుస సినిమాలు చేసుకుంటూ వచ్చింది.తెలుగు, తమిళ్ భాషలలో బ్యాక్ టూ బ్యాక్ సినిమాలతో రెజీనా బిజీ హీరోయిన్ గా మారిపోయింది. తెలుగులో ఛాన్స్ లు తగ్గిన మాతృభాష తమిళంలో మాత్రం బాగానే అవకాశాలు అందుకుంది. 2019లో తెలుగులో 'ఎవరు' సినిమాలో నెగిటివ్ షేడ్స్ ఉన్న పాత్రలో ఆమె చివరిగా సక్సెస్ అందుకుంది. తరువాత తమిళంలోనే ఎక్కువ సినిమాలు చేసింది. అయితే చెప్పుకోదగ్గ సక్సెస్ లు రాలేదు. 2022లో శాకినీ డాకినీ మూవీతో ఈ బ్యూటీ తెలుగు ప్రేక్షకుల ముందుకొచ్చింది. ఈ మూవీ ఫ్లాప్ అయ్యింది.మంచి టాలెంటెడ్ యాక్టర్ గా పేరు తెచ్చుకున్న కూడా రెజీనా కాసాండ్రా కమర్షియల్ హీరోయిన్ కాలేకపోయింది. ఆమె ఏడాది క్రితం కంప్లీట్ చేసిన ఉత్సవం అనే మూవీ థియేటర్స్ లోకి వస్తోంది. ఈ సినిమా కోసం రెజీనా గట్టిగానే ప్రమోషన్ చేస్తోంది. రంగస్థల కళాకారుల జీవితాల నేపథ్యంలో తెరకెక్కిన ఈ సినిమాలో చాలా మంది స్టార్ యాక్టర్స్ ఉన్నారు. అయితే రెజీనానే ఈ సినిమా ప్రమోషన్స్ అన్ని తన భుజాలపై వేసుకొని చేస్తోంది. ఈ సినిమా సక్సెస్ అయితే మరల తెలుగులో అవకాశాలు పెరుగుతాయని ఈ బ్యూటీ ఎక్స్ పెక్ట్ చేస్తోంది. తమిళంలో రెండు, హిందీలో రెండు సినిమాలలో రెజీనా నటిస్తోంది. అయితే అవి లీడ్ రోల్స్ కాదంట. దీంతో హీరోయిన్ గా మరల ఛాన్స్ లు పెరగాలంటే ఒక్క కమర్షియల్ సక్సెస్ కావాలని భావిస్తోంది. ఉత్సవం కంటెంట్ బాగుండటం తో ఆడియన్స్ కి నచ్చుతుందని ఈ సినిమాని బలంగా జనాల్లోకి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తోంది. మరి ఆమె ప్రయత్నం వర్క్ అవుట్ అవుతుందా లేదా అనేది వేచి చూడాలి.

# ఇండియన్ సినిమా.. కొరటాల ట్రెండ్ సెట్ చేస్తారా?



టాలీవుడ్ స్టార్ డైరెక్టర్ కొరటాల శివ దర్శకత్వంలో తెరకెక్కుతున్న దేవర పార్ట్-1 మరికొద్ది రోజుల్లో రిలీజ్ అవ్వనున్న విషయం తెలిసిందే. జూనియర్ ఎన్టీఆర్, జాన్వీ కపూర్ హీరో హీరోయిన్లుగా, సైఫ్ అలీఖాన్ విలన్ గా నటిస్తున్న ఆ మూవీ.. సెప్టెంబర్ 27వ తేదీన గ్రాండ్ గా రిలీజ్ కానుంది. దీంతో మేకర్స్ ప్రమోషన్స్ లో ఫుల్ స్పీడ్ పెంచారు. ప్రస్తుతం నార్త్ లో సందడి చేస్తున్న దేవర మేకర్స్.. త్వరలో అన్ని భాషల్లో కూడా ఆడియన్స్ లో బజ్ పెంచే ప్రయత్నం చేయనున్నారు.ప్రమోషన్స్ లో భాగంగా మేకర్స్ రీసెంట్ గా ట్రైలర్ ను విడుదల చేసిన విషయం తెలిసిందే. కోస్టల్ ఏరియా నేపథ్యంతో హై ఓల్టేజ్ యాక్షన్ తో మూవీ ఉండబోతుందని క్లారిటీ వచ్చేసింది. వైల్డ్ ఎంటర్‌టైనర్ గా సందడి చేయనున్నట్లు తెలుస్తోంది. సముద్రపు దొంగలతోపాటు సముద్రంలో జరిగే సాహసాల చుట్టూ సినిమా అంతా తిరుగుతున్నట్లు ట్రైలర్ చూస్తుంటే ఈజీగా అర్థమవుతుంది. సముద్ర తీర ప్రాంత ప్రజలకు న్యాయం చేసేందుకు ప్రతీకారం తీర్చుకునే పాత్రలో ఎన్టీఆర్ కనిపించారు.ప్రజలకు విముక్తి కల్పించేందుకు నిర్ణయం తీసుకున్న వ్యక్తిగా సినిమాలో తారక్ కనిపించనున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా "చాలా పెద్ద కథ.. రక్తంతో సంద్రంతో ఎరుపెక్కిన కథ.. మా దేవర కథ" అనే డైలాగ్ బట్టి.. న్యాయం కోసం మూవీలో భీకర పోరు జరగనున్నట్లు తెలుస్తోంది. ఎన్టీఆర్, సైఫ్ అలీఖాన్ మధ్య వేరే లెవెల్ లో ఫైట్ సీక్వెన్స్ ఉండనున్నట్లు అర్థమవుతుంది. మొత్తానికి ట్రైలర్.. సినిమాపై అంచనాలు పెంచేసింది. లోతైన కథతో మూవీ రానున్నట్లు క్లారిటీ ఇచ్చింది.అయితే సముద్రపు అడ్వెంచర్స్ తో తెరకెక్కిన చిత్రాల్లో విజువల్ ఎఫెక్ట్స్ ముఖ్య పాత్ర పోషిస్తాయి. దీంతో కొరటాల VFX విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. అదే సమయంలో ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీలో ఇప్పటికే పైరేట్ జోనర్ లో వచ్చిన సినిమాలు నిరాశపరిచాయి. భారీ బడ్జెట్.. స్టార్ క్యాస్టింగ్ ఉన్నప్పటికీ అమీర్ ఖాన్ థగ్స్ ఆఫ్ హిందూస్థాన్, మరక్కర్ వంటి పలు సినిమాలు బాక్సాఫీస్ వద్ద అనుకున్నంత స్థాయిలో మెప్పించలేకపోయాయి.అదే పైరేట్ జోనర్ లో మాస్ ఎంటర్టైనర్ గా దేవర మూవీని ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు కొరటాల. ఇప్పుడు ఈ విషయం నెట్టింట వైరల్ గా మారింది. బాక్సాఫీస్ వద్ద దేవర మంచి హిట్ అయితే.. అందరూ ప్రశంసించాల్సిన విషయమని చెబుతున్నారు. భారీ స్థాయిలో పైరేట్ జోనర్ లో పాన్ ఇండియా సూపర్ హిట్ మూవీ తీసిన డైరెక్టర్ గా చరిత్రలో కొరటలా నిలిచిపోతారని అంటున్నారు. ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీలో ట్రెండ్ సెట్ చేస్తారని చెబుతున్నారు. మరేం అవుతుందో చూడాలి.

# సంయుక్త.. నెంబర్ వన్ లైనప్ ఇలా



సౌత్ లో మోస్ట్ టాలెంటెడ్ యాక్టర్స్ అంటే మలయాళీ హీరోయిన్స్ పేర్లు ఎక్కువగా వినిపిస్తూ ఉంటాయి. అక్కడి భామలు ఏ సినిమా చేసిన కచ్చితంగా అందులో తమదైన ముద్ర వేసుకుంటారు. తమ నటనతో విమర్శకుల ప్రశంసలు సొంతం చేసుకుంటారు. ఈ మధ్యకాలంలో సౌత్ లో బాగా వినిపిస్తోన్న మలయాళీ బ్యూటీ పేరు సంయుక్త మీనన్. ఈ బ్యూటీ పాప్ కార్న్ అనే మలయాళీ చిత్రంతో హీరోయిన్ గా కెరియర్ స్టార్ట్ చేసింది. తరువాత వరుసగా మలయాళీలో సూపర్ హిట్స్ అందుకొని హైయెస్ట్ పెయిడ్ మలయాళీ హీరోయిన్ గా మారింది. భీమ్లా నాయక్ సినిమాతో సంయుక్త మీనన్ టాలీవుడ్ లోకి అడుగుపెట్టింది. ఆ సినిమాలో కనిపించింది కొద్దిసేపే అయిన తన పెర్ఫార్మెన్స్ తో ఆకట్టుకుంది. తరువాత బింబిసారాతో సూపర్ హిట్ అందుకుంది. విరూపాక్ష సినిమాలో హీరోయిన్ గా నటించిన సంయుక్త విభిన్నమైన పాత్రలో అందరిని మెస్మరైజ్ చేసింది. ఆమె పెర్ఫార్మెన్స్ కి ప్రేక్షకులు ఫిదా అయిపోయారు. కళ్యాణ్ రామ్ డెవిల్ మూవీలో కూడా మంచి పెర్ఫార్మెన్స్ కి స్కోప్ ఉన్న పాత్రలో సంయుక్త మీనన్ నటించింది. అయితే ఈ సినిమా డిజాస్టర్ అయ్యింది. అనంతరం తెలుగులో సంయుక్త పైన ఆడియన్స్ ఫోకస్ తగ్గింది. అయిన నటిగా సంయుక్త జోరు మాత్రం తగ్గలేదని ఆమె సినిమాల లైన్ అప్ చూస్తుంటే తెలుస్తోంది. నిఖిల్ స్వయంభు సినిమాలో సంయుక్త మెయిన్ హీరోయిన్ గా చేస్తోంది. ఆమె క్యారెక్టర్ ఫస్ట్ లుక్ ని రీసెంట్ గా రిలీజ్ చేశారు. ఇందులో వారియర్ క్వీన్ తరహాలో ఆమె క్యారెక్టర్ ఉంది. అలాగే శర్వానంద్ హీరోగా రామ్ అబ్బరాజు దర్శకత్వంలో మొదలైన సినిమాలో హీరోయిన్ గా నటిస్తోంది. రొమాంటిక్ లవ్ స్టోరీగా ఈ చిత్రం తెరకెక్కుతోంది. మూవీలో ఆమె క్లాసికల్ డాన్సర్ గా కనిపిస్తోంది. అలాగే బెల్లంకొండ సాయిశ్రీనివాస్ 12వ చిత్రంలో సంయుక్త మీనన్ హీరోయిన్ గా చేస్తోంది. ఆమె క్యారెక్టర్ ఫస్ట్ లుక్ ని రీసెంట్ గా రిలీజ్ చేశారుఇలా తెలుగులో మూడు సినిమాలతో పాటు హిందీల మహారాగ్ని అనే చిత్రంలో సంయుక్త మీనన్ నటిస్తోంది. మోహన్ లాల్ హీరోగా జీతూ జోసెఫ్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న మలయాళీ చిత్రం రామ్ లో కూడా సంయుక్త మీనన్ కీలక పాత్ర చేస్తోంది. తమిళంలో కూడా ఓ సినిమాలో సంయుక్త మీనన్ కన్ఫర్మ్ అయ్యిందంట. ఇలా ఓవరాల్ గా 6 సినిమాల వరకు ఈ బ్యూటీ చేతిలో ఉన్నాయి. ఇవన్నీ కూడా భారీ బడ్జెట్ తో తెరకెక్కుతోన్న సినిమాలే కావడం విశేషం. ఈ లైన్ అప్ చూస్తుంటే నెక్స్ట్ స్టార్ హీరోయిన్స్ జాబితాలో చేరడానికి కావాల్సినంత స్కోప్ సంయుక్త మీనన్ కి ఉందనే మాట ఫిల్మ్ సర్కిల్ లో వినిపిస్తోంది.

# వందల ఏళ్ల క్రితం స్టోరీతో..



SSMB 29.. టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబు, దర్శకధీరుడు రాజమౌళి కాంబోలో తెరకెక్కనున్న ఈ ప్రాజెక్ట్ పై ఎలాంటి అంచనాలు ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. మూవీ ప్రకటన తప్ప ఇప్పటి వరకు ఒక్క అప్డేట్ కూడా రాకపోయినా.. సినీ ప్రియులు వేరే లెవెల్ లో ఎక్స్పెక్టేషన్స్ పెట్టుకున్నారు. అప్డేట్స్ కోసం అంతా ఎంతగానో ఎదురు చూస్తున్నారు. దీంతో సోషల్ మీడియాలో ఆ సినిమాకు సంబంధించిన ఏ చిన్న వార్త అయినా.. క్షణాల్లో వైరల్ అయిపోతుంటుంది.అయితే రాజమౌళి ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉండగా.. మహేష్ బాబు తనను తాను మేకోవర్ చేసే పనిలో ఉన్నారు. ఇప్పటికే మహేష్ న్యూ లుక్స్ తో కనిపిస్తూ ఆకట్టుకుంటున్నారు. లాంగ్ హెయిర్, ఫుల్ గడ్డంతో తాజాగా కూడా హైదరాబాద్ ఎయిర్ పోర్ట్ లో సూపర్ స్టార్ తళుక్కుమన్నారు. దీంతో సినిమాలో మునుపెన్నడూ చూడని లుక్ లో సందడి చేయనున్నట్లు ఈజీగా అర్థమైపోతుంది. మహేష్ పై రీసెంట్ రెండు సార్లు ఫోటో షూట్ కూడా జరిగినట్లు టాక్.కానీ సినిమాకు సంబంధించి ఎలాంటి వివరాలు లీక్ అవ్వకుండా రాజమౌళి చాలా జాగ్రత్త పడుతున్నారు. త్వరలోనే ఒక ప్రెస్ మీట్ పెట్టి అన్ని విషయాలు క్లియర్ గా చెప్పనున్నారట. అయితే SSMB 29 మూవీ.. అడవుల నేపథ్యంలో సాగనున్నట్లు ఇప్పటికే కథా రచయిత, రాజమౌళి తండ్రి విజయేంద్రప్రసాద్ ఓ ఇంటర్వ్యూలో లీక్ చేశారు. ఇప్పుడు జక్కన్న- మహేష్ మూవీ.. 18వ శతాబ్దపు బ్యాక్ డ్రాప్ తో రూపొందనుందని సినీ ఇండస్ట్రీలో జోరు ప్రచారం సాగుతోంది.కొన్ని వందల ఏళ్ల క్రితం నాటి బ్యాక్ డ్రాప్ స్టోరీతో పీరియాడిక్ డ్రామాగా మూవీ ఉంటుందట. సినిమాలో 200 మందికి పైగా ఆర్టిస్టులు భాగమవ్వనున్నట్లు తెలుస్తోంది. అనేక ఏళ్ల క్రితం స్టోరీ కావడంతో.. గిరిజన జాతికి సంబంధించిన లుక్స్ ను రాజమౌళి పరిశీలిస్తున్నారని సమాచారం. అప్పటి వాతావరణం.. ఆడియన్స్ కు కళ్లకు కట్టినట్లు చూపించే విధంగా సెట్స్ వేసేందుకు డిజైన్స్ రూపొందుతున్నాయని టాక్. త్వరలో వాటిని రాజమౌళి ఫైనల్ చేయనున్నారని వినికిడి.ఇప్పటికే వందలాది మంది జూనియర్ ఆర్టిస్టులకు ట్రైనింగ్ స్టార్ట్ అయిందట. షూట్ ప్రారంభమయ్యే ముందు వారి లుక్స్ ను ఫిక్స్ చేస్తారని తెలుస్తోంది. ప్రస్తుతం రాజమౌళి.. మూవీ షూటింగ్ కు అనువైన ప్రదేశాలు ఫిక్స్ చేసేందుకు వరల్డ్ వైడ్ గా పర్యటిస్తున్నారు. ఇప్పటికే నటీనటులను లాక్ చేసేశారని తెలుస్తోంది. వచ్చే ఏడాది జనవరిలో షూటింగ్ స్టార్ట్ కానున్నట్లు సమాచారం. మరి జక్కన్న.. మూవీకి సంబంధించిన విషయాలు ఎప్పుడు అనౌన్స్ చేస్తారో వేచి చూడాలి.

# మైదానంలో దూకుడుగా ఉంటాడు.. వెలుపల పెద్దన్నలా శ్రద్ధ వహిస్తాడు : రోహిత్‌పై జురెల్

బంగ్లాదేశ్‌తో టెస్టు సిరీస్ కోసం టీమ్ఇండియా సిద్ధమవుతోంది. ఇంగ్లాండ్‌తో సిరీస్‌లో ఆకట్టుకున్న వికెట్ కీపర్, బ్యాటర్ ధ్రువ్ జురెల్ ..%బంగ్లా సిరీస్‌కూ ఎంపికయ్యాడు. రోహిత్ శర్మ సారథ్యంలో ఆడటంపైనా స్పందించాడు. యువ ఆటగాళ్లతో రోహిత్ ఎలా వ్యవహరిస్తాడో తెలిపాడు.రోహిత్ శర్మ మైదానంలో ఎలాంటి దాపరికం లేకుండా దూకుడుగా ఉంటాడు. మైదానం వెలుపల మాత్రం పెద్దన్న మాదిరిగా అందరిపైనా శ్రద్ధ వహిస్తాడు. సీనియర్లతో కలిసి అతడు కూర్చోడు. నాలాంటి యువ ఆటగాళ్లైన సర్ఫరాజ్, జైస్వాల్‌ను పిలిచి మాట్లాడతాడు. ప్రస్తుతం ఏం జరుగుతుందో అడిగి తెలుసుకుంటాడు. అవన్నీ సరదాగా ఉంటాయి" అని ఓ యూట్యూబ్ ఛానల్‌తో మాట్లాడుతూ జురెల్ వెల్లడించాడు."జట్టు సభ్యులకు ఎక్కువ అంచనాలు నిర్దేశిస్తాడు. ప్రతిఒక్కరూ వంద శాతం ప్రదర్శన అందించాలని కోరుకుంటాడు. మైదానంలో దేశం కోసం ఆడుతున్నప్పుడు.. మనం ఓడిపోకూడదని కోరుకుంటాడు. ప్రతి ఒక్కరూ మన ఆటనే చూస్తున్నప్పుడు..

# క్రికెట్‌లో స్టన్నింగ్ మూమెంట్.. ఒకే ఫ్రేమ్‌లో 13 మంది ప్లేయర్లు




క్రికెట్ పై అభిమానులకు ఎందుకంత ఆసక్తి? అనే ప్రశ్నకు ఇలాంటి వీడియోనే ప్రత్యక్ష సమాధానం. మ్యాచ్‌లో విజయం కోసం ఇరు జట్లు చివరివరకూ పోరాడుతుంటాయి.అందుకోసం ఎత్తుకు పైఎత్తులు వేస్తూ ఉంటాయి. తాజాగా ఇంగ్లండ్ కౌంటీ క్రికెట్‌లో సోమర్‌సెట్ %ూ% సర్రే జట్ల మధ్య మ్యాచ్ చివరి నిమిషం వరకూ సాగిన మ్యాచ్ ఫ్యాన్స్‌ను ఉద్రూతలూగించింది. ఈసందర్భంగా అరుదైన ఫీట్ నమోదవడం విశేషం. అసలు ఇంతకీ ఏం జరిగిందంటే?కౌంటీ ఛాంపియన్‌షిప్‌లో భాగంగా సోమర్‌సెట్ నిర్దేశించిన 219 పరుగుల లక్ష్య ఛేదనకు దిగిన సర్రే టీమ్ 109/9 స్కోరు వద్ద నిలిచింది. మ్యాచ్ చివరిరోజు మరో మూడు నిమిషాల్లో ముగుస్తుందనగా సోమర్ సెట్ అద్భుతమైన ప్లాన్ వేసింది. ఎలాగైనా చివరి వికెట్‌ను సాధించాలనే లక్ష్యంతో బౌలర్, వికెట్ కీపర్ కాకుండా మిగతా 9 మంది ఫీల్డర్లను బ్యాటర్‌కు పక్కనే ఫీల్డింగ్ సెట్ చేసింది. లీచ్ వేసిన ఆ బంతిని బ్యాటర్ వార్రల్ అడ్డుకొనేందుకు ప్రయత్నించాడు. కానీ, బంతి ప్యాడ్లను తాకడం... అంపైర్ ఔట్‌ను ప్రకటించడం జరిగిపోయాయి. దీంతో సర్రే 109 పరుగులకే ఆలౌటై 111 పరుగుల తేడాతో ఓటమి పాలైంది. ఈ సందర్భంగా ఇద్దరు బ్యాటర్లతో కలిపి సోమర్‌సెట్‌కు చెందిన 11 మంది ప్లేయర్లూ ఒకే ఫ్రేమ్‌లో కనిపించారు. ఇప్పుడీ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.తొలుత బ్యాటింగ్ చేసిన సోమర్‌సెట్ మొదటి ఇన్నింగ్స్‌లో 317 పరుగులు చేసింది. అనంతరం సర్రే కూడా దీటుగా బదులిచ్చింది. 321 పరుగులు చేసి నాలుగు రన్స్ ఆధిక్యం సాధించింది. రెండో ఇన్నింగ్స్‌లో సోమర్‌సెట్‌ను 224 పరుగులకు ఆలౌట్ చేసిన సర్రే.. లక్ష్య ఛేదనలో మాత్రం తడబాటుకు గురై ఓటమిపాలైంది.

# లండన్ నుంచి కింగ్ వచ్చేశాడు.. చెన్నై చేరుకున్న హిట్‌మ్యాన్



బంగ్లాదేశ్‌తో టెస్టు సిరీస్‌లో భాగంగా తొలి మ్యాచ్ సెప్టెంబర్ 19న ప్రారంభం కానుంది. ఇప్పటికే జట్టును బీసీసీఐ ప్రకటించింది.చెన్నై వేదికగా ఈ మ్యాచ్ జరగనుంది. దీంతో క్రికెటర్లు చెపాక్ వద్దకు చేరుకుంటున్నారు. తాజాగా భారత స్టార్ ప్లేయర్ విరాట్ కోహ్లీ కూడా భారత్‌కు వచ్చేశాడు. లండన్ నుంచి నేరుగా చెన్నైకి రావడం గమనార్హం. ఇవాళ వేకువజామున 4 గంటలకు ఫ్లైట్ దిగి తన హొటల్ గదికి వెళ్లిపోయాడు. దాదాపు 18 నెలల తర్వాత సొంత గడ్డపై టెస్టు సిరీస్ ఆడనున్నాడు. గతేడాది మార్చిలో చివరిసారిగా ఇక్కడ టెస్టు ఆడాడు. ఇప్పుడు బంగ్లాతో తలపడేందుకు వచ్చాడు. ఇవాళ లేదా రేపు కానీ సన్నద్ధత క్యాంప్‌లో మిగతా ఆటగాళ్లతో కలిసే అవకాశం ఉంది. మరోవైపు కెప్టెన్ రోహిత్ శర్మ, సీనియర్ క్రికెటర్లు జస్‌ప్రీత్ బుమ్రా, రవీంద్ర జడేజా కూడా చెన్నైకి వచ్చారు.

**మరో 58 పరుగులు చేస్తే..**

బంగ్లాతో రెండు టెస్టుల సిరీస్‌లో విరాట్ కోహ్లీ మరో 58 పరుగులు చేస్తే చాలు అరుదైన ఘనతను సొంతం చేసుకుంటాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యంత వేగంగా 27వేలకుపైగా పరుగులు చేసిన బ్యాటర్‌గా నిలిచే అవకాశం కోహ్లీ ముంగిట ఉంది. మరో 58 పరుగులు చేస్తే ఈ ఘనతను సాధిస్తాడు. సచిన్ 623 ఇన్నింగ్స్‌లో 27 వేల పరుగులు చేయగా.. కోహ్లీ 591 ఇన్నింగ్స్‌ల్లో 26,942 పరుగులతో ఉన్నాడు. ఓవరాల్‌గా 27వేలు కంటే ఎక్కువ పరుగులు చేసిన ఆటగాళ్లు ఇప్పటివరకు ముగ్గురే ఉన్నారు. సచిన్ (34,357) అగ్రస్థానంలో ఉండగా.. కుమార సంగక్కర (28,016), రికీ పాంటింగ్ (27,483) తర్వాత స్థానాల్లో కొనసాగుతున్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA - 522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH, EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , emil srikanth9550389070@gmail.com